K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground,
Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 187, పేజీలు - 09
గురువారం, అక్టోబర్ 05, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING.SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION.,
CHATRINAKA

పొత్తులు ఎత్తులు

- ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీల మైండ్ గేమ్
- ఒకరిపై మరొకరు తావ్ర మైన ఆరోపణలు చేసుకుంటుండడంతో అయోమయంలో జనాలు.
- ఇటీవల నిజామాబాద్ ప్రధాని మోడి ఆరోపణలతో ఉలిక్కి పడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో ఎన్నికలు దగ్గర కొస్తున్న కొద్ది రాజకీయాలు వేడెక్కుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ మూడు పార్టీలు గెలుపు కోసం గట్టిగా ప్రయత్నిస్తుండడంతో ఒక పార్టీపై మరొక పార్టీ విమర్శలను గుప్పించుకుంటున్నాయి. ముఖ్యంగా పొత్తు వ్యవహారంలో ఈ మూడు పార్టీల మధ్య రసవత్తరమైన రగడ జరుగుతోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అంతర్గత దోస్తీ కొనసాగిస్తున్న పార్టీలు అని బీజేపీ ఆరోపిస్తుంటే, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య లోపాయికార ఒప్పందం జరిగిందని హస్తం పార్టీ విమర్శిస్తుంది. ఇవన్ని కాదని అధికార బీఆర్ఎస్ పార్టీ మాత్రం బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి పార్టీలని ఆ రెండు పార్టీల మధ్య ఎప్పటి నుంచో పొత్తు ఉందని గులాబీ నేతలు విమర్శిస్తున్నారు.దీంతో ఇంతకు ఈ మూడు పార్టీల మధ్య నిజంగానే పొత్తులకు సంబందించిన వ్యవహారం జరుగుతోందా అంటే విశ్లేషకులు సైతం అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది. కానీ తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో కొంత చర్చనీయాంశంగా మారుతున్నాయి. 2018 ఎన్నికల ముందు అప్పుడు అధ్యక్ష హోదాలో ఉన్న కె. లక్ష్మణ్ పొత్తు కోసం బీఆర్ఎస్ ను ఆశ్రయించారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. దీంతో సరికొత్త చర్చ తెరపైకి వస్తోంది. పైపైకి మూడు ప్రధాన పార్టీలు ప్రత్యర్థులుగా రంకెలు వేస్తున్న లోలోపల మాత్రం అంతర్గత్ర పొత్తు కొనసాగిస్తున్నాయ అనే సందేహాలు వ్యక్త మవుచున్నాయి. ఢీల్లీ లిక్కర్ స్కామ్ లో దోషిగా రుజువైన ఎమ్మెల్సీ కవిత ఎందుకు జైలుకు వెళ్ళడం లేదు, కేంద్ర సహకారం లేనిదే లిక్కర్ స్కామ్ అట్టకెక్కుతుందా, బీజేపీ బీఆర్ఎస్ ల మధ్య లోపాయికార ఒప్పందం ఉందనడానికి ఇదే నిదర్శనం అని హస్తం నేతలు విమర్శిస్తున్నారు. అయితే నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీరాహుల్ గాంధీ కేసు ఏమైనట్టు, తెలంగాణలో కాంగ్రెస్ నేతలపై ఎందుకు ఐటీ రైడ్లు జరగడంలేదు అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత పొత్తు ఉందనే విషయం బయట పడుతుందనేది బీఆర్ఎస్ నేతల వాదన. మరి ఇందులో ఏది నిజం ఏది అబద్దం అనే విషయంపై ఎవరు కూడా స్పష్టమైన సమాధానాలు చెప్పడం లేదు. దీంతో మూడు పార్టీలు కూడా ఎన్నికల వ్యూహంలో భాగంగా మైంగ్ గేమ్ ఆడుతున్నాయనేది కొందరు విశ్లేషకులు చెబుతున్నా మాట. మరి ఎవరు ఎవరితో అంతర్గత స్నేహం కొనసాగిస్తున్నారో మరి కొద్ది రోజుల్లో తేటతెల్ల అవుతుంది అంత వరకు వేచి చూడాల్సిందే మరి.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో

ఆప్ ఎంపీ అరెస్ట్

- సంజయ్ సింగ్ ను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు
- తెల్లవారుజాము నుంచి సోదాలు చేసి అరెస్ట్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్– ఈడీ దూకుడు పెంచింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుతోపాటు దానికి సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులోనూ ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ కేసులో బుధవారం మరొకరిని అరెస్ట్ చేశారు. బుధవారం ఉదయం నుంచి ఎంపీ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు చివరికి సాయంత్రం ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో బుధవారం ఉదయం నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ

6లో ▶

జగన్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కాదు,

రాష్ట్రానికి విపత్తు

- జగన్‌ది రూపాయి పావలా ప్రభుత్వమన్న పవన్ కల్యాణ్
- వచ్చే ఎన్నికల తర్వాత జనసేన-టీడీపీ ప్రభుత్వం రానుందని ధీమా
- కేసులు ఉన్నందున కేంద్రం వద్దకు వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నారని ఆరోపణ
- మోపిదేవి సుబ్రమణ్యస్వామి ఆశీస్సులతో జగన్ ప్రభుత్వాన్ని కూల్చేద్దామని పిలుపు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్రలో భాగంగా కృష్ణాజిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో నేడు పెడనలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కొనసాగింది. ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన పవన్ కళ్యాణ్ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. సీఎం జగన్ ది రూపాయి పావలా ప్రభుత్వమని పవన్ కళ్యాణ్ విమర్శించారు.

కృష్ణా (ప్రశ్న న్యూస్) జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలకు పరస్పర సహకారం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ఇబ్బందిగా ఉన్నా భాగస్వామ్య కూటమి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి

6లో ▶

కేంద్ర కేబినెట్ కీలక

నిర్ణయాలు

- చెందిన 3 అంశాలకు ఆమోదం
- పసుపు బోర్డు, గిరిజన యూనివర్శిటీకి ఆమోదం
- కృష్ణా ట్రిబ్యూనల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ లో ఇచ్చిన హామీ మేరకు నిజమాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పసుపు బోర్డు నెలకొల్పనున్నట్లు ప్రకటించారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, కిషన్ రెడ్డి వెల్లడించారు. అలాగే తెలంగాణలో గిరిజన

6లో ▶

ఆలస్యంగా

కాంగ్రెస్ జాబితా.?

- ఆశావాహుల్లో పెరిగిపోతున్న టెన్షన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్ పెరిగిపోతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తొలి జాబితా మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఈ నెల మొదటి వారంలో తొలి జాబితా విడుదల చేయాలని నిర్ణయించినప్పటికీ అనుకోని పరిస్థితులతో వాయిదా పడినట్లు తెలుస్తోంది. కేంద్రం ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే తెలంగాణలో పర్యటిస్తున్నారు. రాజకీయ పార్టీలు, జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించింది. ఎన్నికల సన్నద్ధతపై పలు సూచనలు చేసింది.

త్వరలోనే ఎన్నికల షెడ్యూల్

ఎన్నికల షెడ్యూలు ఎప్పుడైనా రావచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ తేదీ ఖరారైతే అదే రోజుగానీ మరుసటి రోజు మొదటి జాబితా ప్రకటన ఉంటుందని పీసీసీ భావిస్తోంది. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన ఉంటుందని అంచనా వేసినప్పటికీ అది సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఈ వారంలో అభ్యర్థుల జాబితా విడుదల అవుతుందనుకున్నా పరిస్థితులు అలా కనిపించడం లేదు. 30 నియోజకవర్గాలకు

6లో ▶

చంద్రబాబు పిటిషన్లపై

విచారణ నేటికీ వాయిదా

అమరావతి (ప్రశ్న న్యూస్) చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్, అలాగే బెయిల్ కోసం చంద్రబాబు దాఖలు చేసుకున్న పిటిషన్లపై విచారణ ఏసీబీ కోర్టులో జరిగింది. ఉదయం చంద్రబాబు తరపు లాయర్ దూబే, మధ్యాహ్నం ప్రభుత్వం తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపిస్తున్న సమయంలో ఏసీబీ కోర్టు న్యాయమూర్తి పలు కీలక సందేహాలను లెవనెత్తారు.

ఏ 37కు డబ్బు ముట్టినట్లుగా ఆధారాలు చూపించాలన్న న్యాయమూర్తి

చంద్రబాబుకు బెయిల్ ఇవ్వొద్దని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అయితే రిమాండ్ రిపోర్టునే ఆయన మళ్లీ చదివి వినిపించారు. ఈ సమయంలో న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. రిమాండ్‌కు పంపినప్పుడు..తర్వాత కస్టడీ పిటిషన్ల సమయంలోనూ ఇదే వాదనలు వినిపించారు. పదే పదే అవే వాదనలు వినిపిస్తూ సమయం ఎందుకు వృథా చేస్తారని ప్రశ్నించారు. ఈ కేసులో ఏ 37కి డబ్బు ముట్టినట్లుగా ఆధారాలు ఉన్నాయా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. అయితే పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ పార్థసాని అనే ఇద్దరు విదేశాలకు

6లో ▶

తెలంగాణలో మొత్తం ఓటర్లు 3.17 కోట్లు

- తెలంగాణలో ఓటర్ల తుది జాబితా - మొత్తం 3 కోట్ల 17 లక్షలున్నట్లు స్పష్టం
- ప్రక్షాళనలో 22 లక్షల ఓట్ల తొలిగింపు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల హడావుడి జోరందుకుంది. పార్టీలన్నీ కసరత్తు ముమ్మరం చేశాయి. పార్టీలు ఇప్పటికే ఎన్నికల ప్రచారం మొదలుపెట్టేశాయి. ప్రధాని మోదీ పర్యటనతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఇక రేపో మాపో ఎన్నికల షెడ్యూల్ విడుదలవటమే తరువాయి అన్నట్టుగా పరిస్థితులున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. అయితే ఇప్పటికే

6లో ▶

తర్వలోనే బీఆర్ఎస్ మేనిఫెస్టో

- మహిళలకు అదిరిపోయే శుభవార్త
- ప్రతిపక్షాల మైండ్‌బ్లాక్ అయ్యేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో
- శుభవార్త వినేందుకు మహిళలు సిద్ధంగా ఉండాలి
- వెల్లడించిన మంత్రి హరీష్ రావు

మహబూబ్‌నగర్ (ప్రశ్న న్యూస్) ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉంటుందని మంత్రి హరీష్ రావు అన్నారు. అక్టోబర్ 16న వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఉందని అక్కడ సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటిస్తారని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో జిల్లాలో పర్యటించిన

6లో ▶

ఆయన ఇటు..

ఈయన అటు

- యాదృశ్చికమా.. కాకతాళీయమా.?

- చంద్రబాబు అరెస్టు తర్వాత తొలిసారి ఢిల్లీకి జగన్
- 20కి పైగా రోజుల తర్వాత ఏపీకి నారా లోకేష్
- సర్వత్రా ఆసక్తికరంగా మారిన ఇద్దరి పయనాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత సీఎం జగన్ తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళున్నారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో జగన్ ఢిల్లీ పర్యటన సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో జగన్ భేటీ కానున్నట్టు తెలుస్తోంది. చంద్రబాబు అరెస్ట్, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించే అవకాశమున్నట్టు సమాచారం. కాగా నేడు ఉదయం 10 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి జగన్ పయనమవనున్నారు. ఇదిలా ఉంటే చంద్రబాబు అరెస్టు తర్వాత కొద్ది రోజులే ఢిల్లీ వెళ్లి అక్కడే మకాం పెట్టిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేడు

6లో ▶

ఆశా వర్కర్లకు అధైర్య పడొద్దు మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది..!"

ఆశా వర్కర్లకు సంఘీభావం తెలిపిన టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి..!!

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని నేటితో పదవరోజు పూర్తయింది ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు సంఘీభావంగా టీపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సంఘీభావం తెలిపి వారికి మనోధైర్యం కల్పించారు ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్సడ్ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆశ వర్కర్లకు హెల్త్ కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు ఆశలకు ప్రభుత్వం కల్పించి ప్రభుత్వం అందించి అన్ని సంక్షేమ పథకాలు అన్నిటిని ఆశాలకు వర్తింపజేయాలన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, మరియు ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు లెప్రసి సర్వీస్ లో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించి వాలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, కేంద్రం చెల్లించిన కరోనా ఇసుక అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు 32 రకాల రిజిస్టర్ ను ప్రింటు చేసి ప్రభుత్వమే సప్లై చేయలన్నారు, క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫార్మర్స్ ను ఇవ్వాలన్నారు 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు ఏఎన్ఎం , జిఎన్ఎమ్, పోస్టులలో ఆశలకు ప్రమోషన్స్ సౌకర్యం కల్పించి వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు తదుపరి ఆశ వర్కర్లు కొల్చారం బస్టాండ్ ఆవరణలో భిక్షాటన చేశారు , తదుపరి పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం నాయకులకు పెద్దమ్మ గుడిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దమ్మ గుడికి తన వంతు విరాళంగా 51000 రూపాయలను ముదిరాజ్ సంఘం నాయకులకు అందజేసిన టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి విరాళం అందజేసిన ఆవుల రాజిరెడ్డికి ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, టీపిసిసి మైనారిటీ సెల్ కార్యదర్శి హకీమ్ , కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు , మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముత్యం గారి గోవర్ధన్ , పట్లూరి అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బండి మల్లేశం, ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసు రాజు , బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కం గారి రవీందర్ గౌడ్, సంగయ్య పేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ హర్షవర్ధన్ , ఎన్ ఎస్ యు ఐ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సమీర్, సంగయ్యపేట మాజీ సర్పంచ్ బద్య నాయక్ , కొల్చారం మాజీ సర్పంచ్ శ్రీశైలం, డాక్టర్ బాలరాజ్, అయూబ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమి చ్చారు పెద్దపెల్లి వాసులు

మంథని(ప్రశ్న న్యూస్)పెద్దపల్లి జిల్లా వాసులు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసారు. మహిళా బిల్లు సాధనకై కృషి చేసి విజయం సాధించిన సందర్భంగా టీబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్ తన నివాసంలో పెద్దపల్లి జిల్లా వాసులు కలిసారు. పెద్దపల్లికి చెందిన తెలంగాణ సీనియర్ నాయకులు సలేంద్ర కొమరయ్య సబ్బితం లక్ష్మణ్ పొలవేణ ప్రశాంత్ రాకేష్ పూల బొకే ఇచ్చి వారికి అభినందనలు తెలిపారు

మంత్రి హరీష్ రావును కలిసి బండారి లక్ష్మారెడ్డి

కాప్రా (ప్రశ్న న్యూస్)గత కొన్ని సంవత్సరాలుగా ఉప్పల్నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న 100 పడకల ఆసుపత్రి ఎట్టకేలకు ఏర్పాటుకురావడంతో ఆర్థిక ,ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరు శ్రీనివాస్, మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామరావు, డివిజన్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు క్రికెట్ కిట్టులను అందజేసిన ఎంపీపీ జడ్పిటిసి

మెదక్ ప్రతినిధి(ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని బుధవారం నాడు స్థానిక రైతు వేదికలను ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ కొల్చారం జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ పాల్గొని మండల వ్యాప్తంగా మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు మరియు యువకులకు క్రికెట్ కిట్టులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి నుండి మహిళలకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని వారు తెలిపారు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దే అని వారు కొనియాడారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడింది యువకులను క్రీడలలో ప్రోత్సహిస్తూ ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం యువకులు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం ఎంతో దోహదపడుతుందన్నారు యువకులు వైపు దృష్టి పెట్టి క్రీడలో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అవకాశాలు కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని వారు తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఎమ్మార్వో గఫర్ మియా, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌర్ శంకర్ మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి , ఏపీవో మైపాల్ రెడ్డి , కొల్చారం మండలం సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు గోదావరి, రాం రెడ్డి, నాగరాణి నర్సింలు , ఝాన్సీ యాదగిరి, ఉమా రాజా గౌడ్ , మంజుల సత్యనారాయణ, ఇందిరా సందీప్ , కోనాపూర్ రమేష్, మనే శ్రీనివాస్ శ్రీకాంత్, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీతాల పెంపకం కోసం మెదక్ జిల్లా డిటీడీఓ కి విన్నవింపు

మెదక్ ప్రతినిధి(ప్రశ్న న్యూస్)మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ ప్రాంతాలలోని తెలంగాణ స్టేట్ యూనియన్ గిరిజన ఆశ్రమ అకాడమిక్ ఇన్స్ట్రక్షన్స్ అభ్యర్థన మేరకు తెలియజేయినది.2015 నుండి 2023 వరకుఆశ్రమపాఠశాలలోచాలిచాలనిజీతాలతో విద్యార్థులకు విద్యను అందిస్తున్నప్పటికీ ప్రభుత్వ%శీ% ఉపాధ్యాయుల శ్రమను దోపిడీ చేస్తుంది.

1327 జి ఓ ను తీసుకువచ్చి థార్డ్ పార్టీ ఉద్యోగులను గుర్తితిస్తున్నారని తమ శ్రమకు తగ్గ ప్రతిఫలం ప్రభుత్వం ఇవ్వలేక పోతు%ా%దన్నారు.

వెంటనే 1327 %+.ా% ను రద్దు చేసి సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం %+.ా% 60 ను అమలు చేసి సిఆర్టి లుగా నియమించి పెండింగులో ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని మెదక్ జిల్లా ఆశ్రమ పాఠశాలకౌడిపల్లి, మహ్మదాబాద్, టెక్మాల్ గ్రామాలలోని తెలంగాణ స్టేట్ యూనియన్ గిరిజన ఆశ్రమ అకాడమీ ఇంస్ట్రక్షన్ ఉపాధ్యాయులు సుధాకర్, రేణుక, మంజుల, స్వాతి, నరేందర్, బిక్షపతి విజయ్ కుమార్, రవి, తదితర ఉపాధ్యాయ బృందం మెదక్ జిల్లా డిటీడీఓ కి విన్నవించడం జరిగింది.

ధర్పల్లి మండలంలో పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా

ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్పల్లి సబ్ ఆఫీస్ వద్ద బిపిఎంలు ఏబీపీఎంలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నిర్వహించారు. ప్రధానంగా తక్కువ జీతంతో ఎక్కువ పనులు నిర్వహిస్తున్న తమకు కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ పరిమితమైన జీతాన్ని ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. బీపీఎంలు ఏబీపీఎంలు నాలుగు గంటలు కాదు 8 గంటలు విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తపాలా శాఖ పెడుతున్న టార్గెట్లను పూర్తిచేస్తూవివిధ రకాల సేవింగ్ ఖాతాలను ఓపెన్ చేస్తూ ప్రజలతో మమేకమై తపాలా శాఖ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయినా తమకు ఎలాంటి ప్రయోజనం లేదు. జీతం తక్కువ పని ఎక్కువ తో విసిగి వేసారి పోతున్నారు. 4 ఏళ్లు సర్వీస్ పొందిన వారు కూడా కనీస వేతనం తీసుకోవడం లేదు. బిపిఎం ఎబిపిఎం పోస్టులను రెగ్యులర్ చేస్తూ సివిల్ సర్వీసు హోదా కల్పించాలని డిమాండ్ చేశారు.12 24 36 ఏళ్ల సర్వీస్ లో ఉన్నవారికి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రతి సంవత్సరానికి ఒక ఇంక్రిమెంటు ఇవ్వాలనివారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 8 గంటల పని కల్పించి, గ్రాడ్యుటి 5 లక్షలకు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఆలిండియా డాక్ సేవక్ యూనియన్ తరపున ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బ్రాంచ్ పోస్ట్ మేనేజర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మేనేజర్లు యూనియన్ ధర్పల్లి తదితరులు పాల్గొన్నారు

బిక్షాటన చేసి న ఆశ కార్యకర్తలు

ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు గత పది రోజుల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం నాడు ప్రతి కిరణం షాపు తిరుగుతూ భిక్షాటన చేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ నెలసరి వేతనం 18 వేల రూపాయలకు పెంచుతూ, పిఎఫ్, ఈఎస్ఐ. వర్తింపచేయాలని తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పిట్ల స్వప్న, నిరీక్షణ, కల్యాణి, సుజాత, లావణ్య, సావిత్రి ,రమ, సత్య గంగు, లక్ష్మి, లావణ్య, మమత, సుకన్య, కృష్ణవేణి, సంధ్య రాని, సుకన్య, జ్యోతి,ఉమ రాని, కృష్ణవేణి, సుమలత, రూపకల, కవిత, జమున, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సందర్శకులను కట్టిపడేస్తున్న గుజరాత్ హస్తకళా ఉత్పత్తులు

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. డాన్స్ అకాడమీ కుమారి యుక్త రెడ్డి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, పుష్పాంజలి, గోవిందా గోవిందా, భామాకలాపం, లింగాష్టకం, శ్రీ లలిత హారతి, కృష్ణాష్టకం, బృందావన తిల్లాన, తారంగం, నమశ్శివాయతే , కొమ్మలాలా, పంచాక్షరీ, మొదలైన అంశాలను కళాకారులూ యుక్త, యామిని, మౌక్తిక, శాన్వి, భవిష్య, నేహా, కృతిక, గుణ శ్రీక్షిత, నమ్రత, ధనస్వి మొదలైన వారు నర్తించి చూపరులను ఎంతగానో మెప్పించారు.

గాంధీలో కొనసాగుతున్న నర్సింగ్ సమ్మె

తమ జీతాలు పెంచే వరకు వెనక్కి తగ్గేది లేదు

: అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బంది

సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) తమ జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని తమ జీతాలు పెంచే వరకు వెనక్కి తగ్గేది లేదని గాంధీ ఆస్పత్రి అవుట్సోర్సింగ్ నర్సింగ్ సిబ్బంది స్పష్టం చేశారు. కావాలని తగ్గించిన జీతాలను తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ గాంధీ ఆసుపత్రిలో నర్సులు కొనసాగిస్తున్న సమ్మె బుధవారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నర్సులు మాట్లాడుతూ గతంలో అనేక పోరాటాలు నిర్వహించి తమ జీతాలను పెంచుకోవడం జరిగిందని గుర్తుచేశారు. కరోనా లాంటి పరిస్థితుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన తమకు జీతాలను తగ్గించడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో తమ పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. తెలియజేశారు. జీతాల పునరుద్ధరణకై గత 11 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెకు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హాజరై తమ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం ఔట్సోర్సింగ్ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగి బేసిక్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బేసిక్ వేతనం రూ, 36,750 రావలసి ఉన్నప్పటికీ అందులో కోత విధించి ప్రస్తుతం 32,668 మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు. దానిని కూడా తగ్గించి రూ 25 వేలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రాలను సహించేది లేదని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది బి మేఘమాల, బి ప్రమీల, బి ఇందిరా, జి సబితా, జిహెచ్ లక్ష్మి, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యమే మహాభాగ్యం

ఆట వస్తువులు పంపిణీ చేసిన ఎంపీపీ

ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు నా మండల అభివృద్ధి కార్యాలయంలో క్రికెట్ కిట్స్ ఆట వస్తువులు పంపిణీ చేసిన ధర్పల్లి ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీర్ ముందు చూపుకు ధన్యవాదాలు తెలిపిన యువత తెలంగాణ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి యువతకు ఏం కావాలో ఏమిస్తే మంచిగా తయారవుతారో అనిఆలోచన చేసిన ఎమ్మెల్య బాజిరెడ్డి గోవర్ధన్ 22 గ్రామపంచాయతీలకు 22 ఆటవసుల కిట్లు వాలీబాల్ కిట్లు ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, దర్పల్లి ఎంపీడీవో లక్ష్మణ్ చేతుల మీదుగా జరిగింది ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ఇప్పుడు అందులో ఆటలు ఆడుకోవడానికి ఆట వస్తువులు గ్రామ యువతకు అందజేశారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీటీసీ స్వామి, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, లోక్కడి రాములు, లింబ్య నాయక్, హోన్నాజిపెట్ ఎంపిటిసి లక్ష్మి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కండ్లకోయలో నూతనంగా సీఎంఆర్ మెడికల్ కళాశాల ప్రారంభం

మంత్రి తన్నీరు హరీష్ రావు
కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు అందించిన
ఘనత మల్లారెడ్డి ఆసుపత్రి కే సొంతం
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 10 వేల మంది
డాక్టర్లను తయారు చేస్తుంది
కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ (ప్రశ్న న్యూస్)గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ మెడికల్ కళాశాలను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం రోజు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్య వైద్యంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.బుధవారం రాష్ట్ర మంత్రులు పట్నం మహేందర్ రెడ్డి,చామకూర మల్లారెడ్డి లతో కలిసి ఇ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కళాశాలలో సైతం 50శాతం పేద విద్యార్థులకు ప్రభుత్వం సిట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.గతంలో రాష్ట్రంలో 2850ఎంబీబీఎస్ సిట్లు మాత్రమే ఉండేవని కానీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 10వేల మంది డాక్టర్లను తయారు చేస్తుందని తెలిపారు. గతంలో ఎంబీబీఎస్ చదవడానికి రష్యా,ఉక్రెయిన్,చైనా, ఫిలిఫైన్స్ దేశాలకు వెళ్లేవరని నేడు జిల్లాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని వెల్లడించారు.ప్రైవేట్ ఆస్పత్రులలో సైతం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు.సీఎంఆర్ మెడికల్ కళాశాల ఏర్పాటుతో 500 పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు.మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య విద్యతోపాటు ఉచిత ఆరోగ్య సేవలు కల్పించడమే లక్ష్యంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు తెచ్చిన ఘనత మల్లారెడ్డి ఆసుపత్రి సొంతమని తెలియజేశారు. మంచి మంచి డాక్టర్లు,ఇంజనీర్లను ప్రపంచానికి అందించిన ఘనత మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందుతుందని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర పౌర సమాచార శాఖ మంత్రి మహేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు,సీఎంఆర్ కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి శైలజ విజయానందా రెడ్డి,ఎంపీపీ రజితరాజ మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,వైస్ చైర్మన్ ప్రభాకర్,కౌన్సిలర్లు,సీఎంఆర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

రంగంపేట సహకార సంఘం అభివృద్ధికి కృషి

సంఘం చైర్మన్ అరిగె రమేష్ కుమార్..!!

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసమే సహకార సంఘాలు ఉన్నాయని, ఆదిశగా ముందుకెళ్తున్నామని రంగంపేట సహకార సంఘం చైర్మన్ అరిగె రమేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో చైర్మన్ రమేష్ కుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందించే ఫలాలు రైతులందరికీ చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంఘం మరింత అభివృద్ధి కోసం రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్, సహకార సంఘం వైస్ చైర్మన్ మోతుకు మల్లేశం, డైరెక్టర్లు జీవయ్య, పాపమ్మ, ప్రవీణ్ రెడ్డి, పెంటయ్య, సాయిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి తేదీ:5 /10/2023 గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు గుండ్ల పోచంపల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏ ఇ,వెంకట్ గౌడ్ తెలిపారు విద్యుత్ ఉండని ప్రాంతాలు,1)పోచంపల్లి మున్సిపాలిటీ,2) ఏజీ కాలనీ 3)అపర్ణ కన్స్ట్రక్షన్స్,4)ఖాజా గూడా రోడ్డు,5)అయోధ్య రోడ్,6)గోల్డెన్ లీఫ్ కాలనీ,7)గోల్డెన్ ప్లాజా,8)లక్ష్మీ నగర్ కాలనీ,9)మాణిక్ రెడ్డి నగర్ కాలనీ,10) నేబర్ వుడ్ కాలనీ సంబంధిత కాలనీలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది అని తెలిపారు ఇట్టి అంతారాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు

షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

– మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ మండల ఎంపీడీఓ కార్యాలయం,మేడ్చల్ మున్సిపాలిటీ లో తెలంగాణ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా అమలు చేయబడుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా చెక్కులు పంపిణీ చేశారు. రాష్ట కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీకి 37 మందికి మండలంలో 40 మందికి 77 చెక్కులను పంపిణీ చేశారు. ఒక్కొరికికీ రూ.1,00,116 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే బతుకమ్మ పండుగ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున మహిళాలకు బతుకమ్మ చీరలను పంపిణి చేయడం జరిగింది. అలాగే స్పోర్ట్స్ కిట్ లను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, మేడ్చల్ ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజ విజయందర్ రెడ్డి, తహసీల్దార్ శైలజ, ఎంపీడీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ త్రిలెశ్వర్, వైస్ ఎంపీపీ.

గొప్పని వెంకటేష్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కో అప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, దయానంద్ యాదవ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి గంగపుత్రుల ఆర్థిక సహాయం

జన్నారం (ప్రశ్న న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామ నివాసి సాకారపు నరేష్ గంగపుత్ర ఇటీవలే డెంగ్యూ జ్వరంతో మరణించారు.ఈ మేరకు బెస్తపల్లి మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడు,మేడి లక్ష్మణ్ గంగపుత్ర చొరవతో రూ.35 వేల ఆర్థిక సహాయాన్ని దాతల సహకారంతో బాధిత కుటుంబానికి అందజేశారు.మృతుడు నరేష్ కు 7 ఏళ్ల కూతురు ఉండటంతో ఆమె(స్వాతిక) పేరు మీద పోస్ట్ ఆఫీసులో నిర్ణీత నగదును ఫిక్స్ డిపాజిట్ చేశారు.దాతలు ముందుకొస్తే బాధిత కుటుంబానికి మరింత సహకారం అందించొచ్చని లక్ష్మణ్ కోరారు.కార్యక్రమంలో గంగపుత్రులు తోకల రమేష్, గంగాదేవి నిత్య దీపారాధన (కమిటీ) వర్కింగ్ ప్రెసిడెంట్ సాకపురపు శ్రీనివాస్, మేడి అశోక్, మేడి కృష్ణమోహన్, పల్లికొండ రాజేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ ప్రభుత్వ ఫ్రీడమ్ పార్క్ స్థలం కబ్జా

– పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు: బిజెపి

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కబ్జాల కార్పొరేషన్‌గా ప్రతిరోజు వార్తల్లో ఉండడం విచారకరమని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 2021 లో అప్పటి కమిషనర్ గోపి(ఐఏఎస్) ఆదిత్య గార్డెన్ కాలనీ చివరలో తుర్కచెరువు అనుకొని సర్వే నెంబర్ 186, తుర్కచెరువు(348) ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌లో దాదాపు రూ. 18 లక్షల వ్యయంతో(అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ : 217/2021-22)పార్క్ అభివృద్ధి చేయగా, స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా 10 ఆగష్టు 2022 సంవత్సరంలో మేయర్, కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు కలిసి ఫ్రీడమ్ పార్క్ నామకరణం చేసి, 75 సంవత్సరాల సంఖ్యను మొక్కలతో నాటి పార్కు రూపుదిద్దడం జరిగింది. కానీ ప్రభుత్వ భూమి, చెరువు స్థలం నందు పార్కులో ప్రైవేటు వ్యక్తులు ఫెన్సింగ్ తొలగించి, ఫ్రీడం పార్కు మట్టి పోసి దర్జాగా ఆక్రమించుకొని 300 గజాల స్థలంలో సిమెంట్ ఫ్రీ కాస్ట్ కాంపౌండ్ వాల్ కట్టుకోవడం కాకుండా గేట్ పెట్టుకోవడం, అనుమతులు పొందడం కూడా జరిగిందన్నారు. ఈ విధంగా అభివృద్ధి చేసిన పార్క్ ను ధ్వంసం చేసి కబ్జా చేస్తుంటే అధికారులు, అధికార ప్రజా ప్రతినిధులు ఎందుకు చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వ భూమి పార్కు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పార్కుగా రూపుదిద్దడం, పైగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాలు వజ్రోత్సవం సందర్భంగా చేసిన "ఫ్రీడమ్ పార్క్" కబ్జా జరుగుతుంటే మున్సిపల్ కమిషనర్, మేయర్ సహకరించడం దురదృష్టకరమని బీజేపీ నాయకులు విచారం వ్యక్తం చేశారు.

ఈ పార్క్ అభివృద్ధి కోసం దాదాపు రూ. 28 లక్షలు ఖర్చుపెట్టినట్టు అధికారిక రిపోర్టులను బట్టి చూస్తే తెలుస్తుందని, చివరికి కబ్జాదారులు పార్కు స్థలాలను కబ్జా చేస్తున్న మున్సిపల్ అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడం, స్వయంగా ప్రస్తుత కమిషనర్ ప్రైవేట్ భూమి అని రిపోర్ట్ ఇవ్వడం, పార్క్ స్థలానికి అనుమతులు ఏ విధంగా పొందారని, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఉమ్మడి సర్వే చేసి, పార్కు స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేసి, ఫ్రీడం పార్కును అభివృద్ధి చేయాలని, లేనియెడల కాలనీ ప్రజలతో కలిసి పార్క్ కబ్జాపై పోరాటం చేస్తామని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా మహిళా ప్రముఖ అమలేశ్వరి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంకి రాము, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్ విజయ్ కుమార్, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, రవి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ముందు ఆశావర్కర్ల భిక్షాటన

జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో ఆశా వర్కర్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి రాష్ట్ర ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తుందని వారి సామాన్య డిమాండ్లను కూడా నెరవేర్చడం లేదని అసలు వారి సమస్యను పట్టించుకోవడంలేదని ఆశా వర్కర్లమైన మాతో అన్ని రకాల పనులు చేయిస్తూ కనీసం మా డిమాండ్లను వినడం లేదని కనీస వేతనం కూడా మాకు లేదని వాపోయారు అన్ని రకాల సర్వేలు ఇతరత్రా పనులు ప్రభుత్వం మాతోనే చేయిస్తుందని కరోనా కష్టకాలంలో కుటుంబాలను విడిచి ఇంటింటికి తిరిగి సేవలందించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మా పై వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈరోజు బిక్షాటన చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముందు భిక్షాటన చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి సమస్యలను విని ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించబడే లా చూస్తానని కానీ పక్షాన రేపు రానున్న ఎన్నికల మేనిఫెస్టో లో మీ సమస్యలను పొందుపరిచి రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే మైనంపల్లిని కలిసిన హన్మంత్‌రెడ్డి

కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఇటీవల బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన కీలక నేత, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా పార్టీ మరింతగా బలపడిందని, కార్యకర్తల్లో కూడా నూతనోత్తేజం కలిగిందని కేహెచ్ఆర్ తెలిపారు. ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో పనిచేసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి తన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీఆర్ఎస్ అవినీతి పాలనతో తెలంగాణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు.

మహా పాదయాత్రతో కేంద్రం కళ్ళు తెరిపిస్తాం

మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఎస్సి వర్గీకరణ పై నిర్ణయం తీసుకోకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర బీజేపీ పాలకుల కళ్ళు తెరిపించేందుకే మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర చెప్పట్టడం జరిగిందని ఎంఎస్పీ జగిత్యాల జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. బుధవారం తహసిల్ చౌరస్తాలో మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్ను గంగారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ ఈ నెల 7 న జోగులాంబ-గద్వాల జిల్లా అలంపూర్ నుంచి మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ తో పల్లెలను, పట్టణాలను ఏకం చేస్తామన్నారు. బిజెపి పాలకుల మోసాన్ని ప్రజల ఛేదించి జాతికి విజయాన్ని అందించేలా అన్ని విధాలుగా జాగృతం చేయడమే లక్ష్యంగా మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల్ని ఒక తాటిపైకి సామాజిక న్యాయ యుద్ధానికి సిద్ధమవుతున్నామన్నారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో సాగె ఈ మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏడు దశాబ్దాల అలుపెరుగని పోరాటం, కోట్లాది ప్రజల బతుకు బాధను కేంద్రములోని బిజెపి పాలకులు అర్థము చేసుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ చేసి బిజెపి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని గంగారాం కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, మాదిగ సీనియర్ నాయకులు కట్ట భూమేశ్వర్, ఈరెల్లి శంకర్, గుడిసె రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతులు, సురేష్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బోనగిరి కిషన్, కో ఇన్చార్జ్ మీసాల సాయిలు, ఎంఎస్పి ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ అరకిల సతీష్, ధర్మపురి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దీకొండ మహేందర్, మండలం ఇంచార్జ్ రవి, బుగ్గారం మండల ఇంచార్జ్ చిర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చెవులో పువ్వులు,ఖాళీ చిప్పలతో నిరసన

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరసన

ఏడవ రోజు నిరవదిక సమ్మె

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాయికల్(ప్రశ్న న్యూస్)తెలంగాణ మధ్యాహ్న భోజన పథకంకార్మికులయూనియన్(సి ఐ టి యు) అధ్వర్యంలో నిరవదిక సమ్మె ఎడవ రోజుకు చేరుకుంది తహసీల్దార్ కార్యాలయం ముందట సమ్మెకు కూర్చున్నారు. సమ్మె శిభిరం లో చెవులో పువ్వు పెట్టుకొని ఖాళీ చిప్పలతో నిరసన తెలిపారు.ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ,ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిన జి.వో ఎంఎస్.నెం 8 ప్రకారం ఏరియర్స్ సహా చెల్లించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల విడుదల చేసు. కోడి గుడ్డుకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని గ్యాస్ కు సబ్సిడీకి ఇస్తు, మెనూ ఛార్జీలు పెంచాలని అన్నారు మరియు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ కాటన్ బట్టల యూనిఫామ్ ఇస్తు, సామాజిక భద్రత కల్పించి పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ. మరియు ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు. కనీస వేతనం రూ 26,000 ప్రమాద భీమా రు 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే వివేక్ ఆద్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎంతో అభివృద్ది

- కైసర్‌నగర్ వార్డుమెంబర్ మసూద్

కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కైసర్‌నగర్ జీహెచ్ఎంసీ వార్డుమెంబర్ ఎం.డి మసూద్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. కుత్బుల్లాపూర్‌లోని జీహెచ్ఎంసీ డివిజన్లలో, మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్లో నిత్యం ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో, అధికారులతో మమేకమై సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కావాల్సిన రోడ్లు, డ్రైనేజీలు, మౌలికసదుపాయాల కల్పన వంటి ఎన్నో అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయిస్తూ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని మసూద్ పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ పరిష్కారం దిశగా వారికి సహాయ సహకారాలు అందించడంలో ఎమ్మెల్యే వివేకానంద్ ముందుంటారని, పార్టీ కార్యకర్తలను కూడా కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు.

గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్‌లో కూడా త్వరలో డ్రైనేజీలు వంటి పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ అడుగుజాడల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నడుస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అందుకు పార్టీ అధిష్టానం కూడా గుర్తించి ఆయనకు మరోసారి కుత్బుల్లాపూర్ టికెట్ కేటాయించడం పట్ల మసూద్ హర్షం వ్యక్తం చేశారు. కావున కుత్బుల్లాపూర్ ప్రజలు మరోసారి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా, భవిష్యత్‌లో మంత్రివర్గంలో కూడా చోటు లభిస్తే తద్వారా నియోజకవర్గం అభివృద్ది మరింత మెరుగ్గా ఉంటుందని వార్డుమెంబర్ మసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

రామగుండం బీఎస్పీ అభ్యర్థిగా గోలివాడ ప్రసన్న కుమార్

పార్టీ శ్రేణుల్లో జోరుగా సాగుతున్న చర్చ

టిక్కెట్ ఖరారు తర్వాత భారీ చేరికలకు సన్నాహాలు

నియోజవకవర్గ సమస్యలపై పట్టు బిగిస్తున్న గోలివాడ

క్యాడర్ బలోపేతంతో అధికార పార్టీ అభ్యర్థితో హెూరాహెూరి

త్వరలోనే రెండో విడత కేటాయింపులు చేయనున్న ఆర్ఎస్పీ

రామగుండం (ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లాలోని కీలకమైన రామగుండం నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థిగా సామాజిక సేవకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, గోలివాడ ప్రసన్న కుమార్ నిలవనున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో శ్రేణులు భావిస్తున్నాయి. రెండో విడత టిక్కెట్ కేటాయింపుల్లో భాగంగా గోలివాడ పేరు ఖరారైనట్లు సమాచారం. ఈ క్రమంలోనే నియోజకవర్గ ప్రజల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఇప్పటికే పార్టీ అధినేత, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం 20 అభ్యర్థులతో పార్టీ తొలి జాబితాను విడుదల చేశారు.

రామగుండం బీఎస్పీ రథసారథిగా గోలివాడ..

ప్రస్తుతం బహుజన్ సమాజ్ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంఛార్జీగా కొనసాగుతున్న గోలివాడ, ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడుతున్నారు. పార్టీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, స్ఫూర్తి మేరకు జాతీయ అధ్యక్షులు మాయావతి ఆశయాల మేరకు పేద ప్రజలు, వంచిత వర్గాల పక్షాన ప్రభుత్వాన్ని, అధికార పక్షాన్ని నిలదీయడంతో గోలివాడ సఫలీకృతమవుతున్నారు. సాంప్రదాయక మత్స్యకార కులం గంగపుత్ర-బెస్త కులంలో పుట్టిన ప్రసన్న కుమార్, గతంలో గోదావరి నదిలో రెగెట్టా పోటీలను ఘనంగా నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ జిల్లా సేవదళ్ అధ్యక్షుడిగా, బీఆర్ఎస్ నియోజకవర్గ కీలక నేతగా, సమన్వయ కర్తగా పనిచేశారు. అడ్వెంచర్స్ అండ్ ఆక్వా టూరిజం చైర్మన్ గా గోలివాడ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో వందలాది మందికి లైఫ్ ప్రొటెక్షన్, రిస్క్ మేనేజ్ మెంట్ ఇన్ గోదావరి రివర్ పేరిట శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.

కేటీఆర్ పర్యటనకు గోలివాడ ఝులక్..

ఇటీవలే రామగుండంలో మంత్రి కేటీఆర్ పర్యటించారు. గతంలో రామగుండం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని గోలివాడ, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ లను నిలదీస్తున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా బీఎస్పీ భారీ నిరసనకు దిగుతున్న సమాచారంతో ప్రసన్న కుమార్ ను ముందస్తు అరెస్ట్ చేశారు. ఇప్పటికే అధికార పార్టీ ఎమ్మెల్యే విపరీతమైన అవినీతిలో కూరుకుపోవడం, ఉద్యోగులను, కాంట్రాక్టు కార్మికులను నమ్మించి ద్రోహం చేయడం పట్ల ఎమ్మెల్యే చందర్ పై తీవ్ర వ్యతిరేకత ఉంది.

పారిశ్రామిక ప్రాంతంలో బీఆర్ఎస్ అవినీతి..

నియోజకవర్గంలో రామగుండం పవర్ ప్రాజెక్టు, ఎన్టీపీసీ, సింగరేణి, విద్యుత్ కంపెనీలు ట్రాన్స్ కో, ఆర్ఎఫ్ సీఐఎల్ లాంటి భారీ కంపనీలున్నాయి. వాటిల్లో ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు లక్షలాది రూపాయలను తీవ్రంగా నష్టపోయారు. ఈ మేరకు తీవ్ర ఆరోపణలను ఎమ్మెల్యే చందర్ ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో సామాన్యులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. ఏదైనా లంచంతోనే చేయాల్సిన దుస్థితికి తెచ్చారని ఉద్యోగులతో పాటు కుటుంబాలు సైతం అధికార పార్టీపై రగులుతున్నాయి.

బీఎస్పీ గెలుపుతో రామగుండం సస్యశ్యామలం..

రామగుండంలో బీఎస్పీ-బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి గెలిస్తేనే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్, ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఇప్పటివరకు అవకాశాలు ఇచ్చారని, ఒక్కసారి బీఎస్పీకి అవకాశం ఇవ్వాలని ప్రసన్న గట్టిగా అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రసన్న అన్ని వర్గాల మద్ధతును కూడగడుతున్నారు. టిక్కెట్టు ప్రకటన రాగానే మరిన్ని భారీ చేరికలతో, ప్రజా ఆశీర్వాదం పొందేందుకు గోలివాడ ప్రసన్న కుమార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రజలను దోపిడీ పాలన నుంచి విముక్తి చేయాలనే సంకల్పంతో దూసుకెళ్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం గ్రామ సింహాల స్వైర విహారం

వీధి కుక్కల దాడికి బలవుతున్న చిన్నారులు

సాదు జంతువులను సైతం వదలని గ్రామ సింహాలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కల బెడద ను నివారించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మేడ్చల్ మండల ప్రజలు వాపోతున్నారు. వీధుల్లో సంచరించాలంటేనే భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో వీధి కుక్కల దాడుల్లో పలువురు చిన్నారులు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటనలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మంగళవారం రోజు మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులు తీవ్ర తీవ్ర గాయాల పాలయ్యారు. సాయంత్ర వేళ ఇంటి ఎదుట ఆడుకుంటుంటే మసాని రుత్విక్ (03) కౌశిక్ (04) చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ముఖం, చేతులు, కాళ్లపై కరిచి గాయపరిచాయి. దీంతో మానసి రుత్విక్, కౌశిక్ తల్లిదండ్రులు పట్టణం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. గ్రామాలలో విచ్చల విడిగా సంచరిస్తోన్న వీధి కుక్కల సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమౌతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



మూడు నెలల క్రితమే వీధి కుక్కల విషయంలో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు..

గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా సంచరిస్తున్నాయని వీటివల్ల ప్రమాదం పొంచి ఉన్నదని ఎల్లంపేట గ్రామ ప్రజలు మూడు నెలల క్రితమే పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు అయినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్లనే ఇంతటి అగాయిత్యం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు



పొలాల వద్ద కట్టి ఉంచిన పశువులను సైతం వదలని వీధి కుక్కలు..

నూతన్ కల్ గ్రామంలో కొద్ది రోజుల క్రితం పొలం వద్ద కట్టివేసి ఉంచిన లేగ దూడపై విచక్షణ రైతంగా దాడి చేసి వీధి కుక్కలు చంపివేసి తిన్న సంఘటన చోటుచేసుకుంది అటు విధంగానే కొనాయిపల్లిలో పశువుల పాకలో కట్టి వేసి ఉంచిన గేదె దూడలపై వీధి కుక్కలు దాడి చేసి విచక్షణ రహితంగా గాయపరిచాయి వెలుగులోకి వచ్చిన ప్రమాదాలే ఇంత బాధగా ఉంటే వెలుగులోకి రాని ప్రమాదాలు మరి ఇంకా ఎన్ని ఉన్నాయెూ

ఎంపీడీవో పద్మావతి -వీధి కుక్కలు పట్టుకోవడంలో చర్యలు ప్రారంభించాము

చిన్నారులపై దాడులు చేసిన గ్రామం ఎల్లంపేటలో వీధి కుక్కలను పట్టుకునే దిశగా అన్ని చర్యలు చేపట్టాము దాదాపుగా బుధవారం రోజు 25కి పైగా వీధి కుక్కలను పట్టుకోవడం జరిగినట్లుగా ఎంపీడీవో జొన్నల పద్మావతి తెలిపారు త్వరలోనే అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం చేపడతామని తెలిపారు

మధ్యంతర భృతి విషయంలో పునరాలోచించాలి

: సత్యనారాయణరెడ్డి

హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్) పీఆర్సీ కమిటీని నియమించడం హర్షనీయమైనప్పటికి కేవలం అయిదు శాతం మధ్యంతర భృతి ప్రకటించిన విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయూస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేసారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, నూతన ఆరోగ్య పథకం అమలుకు వంటి అంశాల ఊసేలేదని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, పాత బకాయిలపై స్పష్టత ఇవ్వకుండా పీ.అర్.సీ కమిటీవేసి ఏకపక్షంగా ఐదు శాతం మధ్యంతర భృతి ప్రకటించడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2008లో 22 శాతం, 2013లో 27 శాతం మధ్యంతర భృతిని ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మధ్యంతర భృతిని 12 శాతానికి పెంచాలని, ఈహెచ్ఎస్‌ను అమలు చేస్తు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గతంలోలా కాలాయాపణ చేస్తు ఉద్యోలకు నష్టం కలగకుండా సమాయానుకూలంగా పీ.అర్.సీ రిపోర్టు ఇచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు లబ్ది చేకూరే విధంగా సహకరించాలని పీ.అర్.సీ కమిటీని కోరారు.

వైకాపాది దున్నపోతు ప్రభుత్వం

నరసాపురం వైసీపీ దుర్మార్గపు పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ను నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో 23వ రోజు రిలే నిరాహారదీక్ష కొనసాగింది.ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వాన్ని దున్నపోతు తో పోలుస్తూ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికీ జగన్ రాజకీయ కక్ష తో వ్యవహారిస్తున్నారన్నారు.స్వాతంత్ర్య ము వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా కూడా ఇటువంటి దుర్మార్గపు ముఖ్యమంత్రి ని చూడలేదన్నారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కోరుట్ల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనిసాహితి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకోట చంద్రప్రకాష్ అన్నారు.. బుధవారం మెట్ పల్లి పట్టణంలోని సాహితి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల స్వాగత కార్యక్రమం కీర్తి ఫంక్షన్ హాల్ లో సందడిగా జోష్ గా కొనసాగింది... జ్యోతి ప్రజ్వలన చేసుకొని జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికి పరిచయ కార్యక్రమం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కల్వకోట చంద్రప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన వ్యక్తుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. దేశం లో రానున్న రోజుల్లో మహిళలేదే కీలక పాత్ర అని క్రమశిక్షణ తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. అనంతరం ఆట పాటలతో జోష్ గా ఎంజాయ్ చేశారు..

తోక ముడిచిన కబ్జాకోరులు

ప్రజాప్రశ్న EFFECT

ఆగమేఘాల మీద షెడ్ తొలిగింపు

- 9మందిపై కేసు నమోదు

- 'ప్రజా ప్రశ్న' కథనానికి స్పందన

ఖమ్మం(ప్రశ్న న్యూస్) ఎట్టకేలకు కబ్జా రాయుళ్ళ గుండెల్లో డైనమెట్లు పేలాయి. ఒక పథకం ప్రకారం దేవుని పేరుతో ఇతరుల స్థలం కబ్జా చేయాలని భావించిన కబ్జాదారులకు వెన్నులో వణుకు మొదలైంది. ఇందులో భాగస్వాములై ప్రభుత్వ సర్వేను అడ్డుకున్న రౌడీమూకపై ఖమ్మం అర్బన్ ఖానాపురం పోలీస్టేషన్ లో 9 మందిపై కేసు నమోదైంది.

అసలేం జరిగింది..?

ఖమ్మం నగర శివారులో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల సర్వే నంబర్ 504లో మూడు ఎకరాల భూమి కన్నాలాల్ సింగ్ వారసులకు, ఎండోమెంట్‌కు మధ్య వివాదం నడుస్తుంది. ఈ భూమికి తూర్పున గల ప్రైవేట్ భూమి కలదు. అయితే ఎండోమెంట్ నీడన దాగిన 'ఓ రౌడీ ముఠా' ఈ భూమని కాజేయాలను కుతంత్రాలు పన్నారు. వీళ్లకు నిత్య 'కళ్యాణ' పచ్చ తోరణంలా ఓ రింగు మాస్టర్ తోడయ్యాడు. వాస్తవానికి ఎండోమెంట్ 'తమ ఆధీనంలో ఉంది' అని చెబుతున్న భూమికి, ఈ చెక్క భజన సంఘాలకు ఉన్న 'లింకు' ఏంటో ఖమ్మం ప్రజలకు అర్థం కాని చిక్కు ప్రశ్న. ఈ వివాదంలో అదే సర్వే నంబర్‌లో ఉన్న ప్రైవేట్ వ్యక్తులు ఇబ్బంది పడుతున్నా చీమ కుట్టినట్టు కూడా లేదు సదరు ఎండోమెంట్ అధికారులకు. ఎందుకంటే దీన్ని రౌడీ మూకలకు అప్పజెప్పి తమ షేర్ తాము దక్కించుకునే ఎత్తుగడలో ఉంది అసిస్టెంట్ కమిషనర్. జరిగిన తంతు చూస్తే ఈ విషయం 'వాస్తవం' అని తెలుస్తోంది.

కొసమెరుపు..

ప్రైవేటు భూమిలో అక్రమంగా నిర్మించిన షెడ్డును కేసు నమోదు అనంతరం ఆక్రమణదారులు తొలగించటం గమనార్హం. ఈ ఆక్రమణదారులే సర్వేకు అడ్డుపడటం జరిగింది.

ఇదీ అసలు కథ

రెండు వేర్వేరు స్థలాలు
పక్కనే ఉండటంతో 'దేవుని పేరుతో కబ్జా'కు విఫల ప్రయత్నం

1966లో వైరా రోడ్డు 20 నుంచి 30 అడుగులు ఉండగా.. అది ఇప్పుడు 180 అడుగులకు చేరుకుంది. ఇరువైపులా ఉన్న స్థలాల నుంచి ఈ రోడ్డు వేశారు. అయితే 1966లో రిజిస్టర్ అయిన స్థలం 3ఎకరాల 10 గుంటల స్థలం ఉండగా రోడ్డు విస్తీర్ణం పెరిగినా ఇప్పటికీ తమకు 3ఎకరాల 10 స్థలం ఉందని వాదనలకు దిగటం, పక్కవారికి చెందిన భూమిని తమదేనని భజన సంఘం పేరుతో హల్చల్ చేయటం పరిపాటిగా మారింది. అయితే ఈ 3.10 ఎకరాల భూమికి, ప్రక్కనే సరిహద్దుల్లో ఉన్న 2 ఎకరాల భూమికి ఎలాంటి సంబంధం లేదు. ఈ స్థలం కాజేయాలనే ఉద్దేశంతో కొందరు పెద్దలు తెరచాటున ఉండి ఈ రౌడీమూకలను ఎగదోస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మౌనంగా ఉండటం, సహా దరఖాస్తులకు స్పందించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.

రౌడీ మూకలపై కేసు నమోదు

ఖమ్మం శివారు వెలుగుమట్ల రెవిన్యూ పరిధిలో, సర్వే నం. 504 భూమి వివాదంలో ఘర్షణ చోటు చేసుకున్న విషయం విదితమే. కాగా ఈ వివాదం ఎండోమెంట్ కు పట్టాదారు రాజేశ్వర సింగ్ ది. శుక్రవారం సర్వే చేస్తున్నట్లు భూ సర్వే శాఖ అదే భూమికి

Galaxy F23 5G

పక్కన ఉన్న భూ హక్కుదారులు అయినా మరో నలుగురికి, దేవాదాయ ధర్మాదాయ శాఖ, పోలీసు శాఖకు భూ సర్వే శాఖ నోటీసులు ఇచ్చింది. నోటీసులు అందుకున్న వెంకటరమణ కుటుంబ సభ్యులు తమ భూమి వద్దకు చేరుకున్నారు. దీన్ని అదునుగా చేసుకొని పోదిల పాపారావు, చిన్న పాపారావు, కరుణ హెూటల్ నాగేశ్వరరావుతో సహా సుమారు ఇరవై మంది వచ్చి మూకుమ్మడిగా దాడి చేశారని వెంకటరమణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుపై విచారణ చేసిన పోలీసులు పొదిల పాపారావుతో సహా 9 మందిపై కేసు నమోదు చేశామని ఖానాపూర్ స్టేషన్ సిఐ శ్రీహరి తెలిపారు. వీరంతా పరారీలో ఉన్నట్లు, రెండు బృందాలతో గాలిస్తున్నట్లు, ఒకటి రెండు రోజుల్లో వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు.

సంచిలో చుట్టుకుని వెళ్లింది..

గుంటూరు : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరు రోజుల శిశువు అపహరణకు గురవ్వడం కలకలం రేపుతోంది. తల్లి పక్కలో ఉన్న పసి పాపను గుర్తు తెలియని మహిళ అపహరించుకెళ్లింది. గుంటూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు ఐపిడి కాలనీకి చెందిన రబ్బానీ భార్య రోష్నిని డెలివరీ కోసం గత నెల 26వ తేదిన జిజిహెచ్‌లో చేర్పించాడు. 27వ తేదిన ఆమెకు సిజేరియన్ చేయగా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, మంగళవారం మధ్యాహ్నం మహిళ.. భర్త ఆహారం తీసుకువచ్చేందుకు బయటకు వెళ్లాడు. ఈ సమయంలో తల్లి పక్కలో పసి పాప ఉంది. అయితే, తల్లి నిద్రపోవటాన్ని గమనించిన మహిళ తల్లి పక్కలో ఉన్న శిశువును ఎతుకెళ్లింది. మేల్కొన్న తల్లి పక్కలో శిశువు లేకపోవడాన్ని గమనించి వెంటనే భర్తకు చెప్పింది. భార్య భర్తలు వెంటనే కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన పోలీసులు జిజిహెచ్‌లో సిసి కెమెరా విజువల్స్ పరిశీలించగా.. గుర్తు తెలియని మహిళ పసిపాపను తీసుకెళ్ళినట్లు గుర్తించారు. ఓ మధ్యవయస్కురాలు పసికందును తీసుకుని ఆటో రిక్షాలో వెళ్లినట్లు గుర్తించారు. జీజీహెచ్ నుంచి బయటకు వెళ్ళే సమయంలో అనుమానం రాకుండా మహిళ బిడ్డను సంచిలో పెట్టుకుంది. ఆ తర్వాత ఆటో ఎక్కినట్లు పోలీసులు తెలిపారు.ఈ మేరకు మహిళా ఫోటోలను కొత్తపేట పోలీసులు విడుదల చేశారు. మహిళతోపాటు.. ఆమె ఎక్కిన ఆటోను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. మహిళను గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆటోను ట్రాక్ చేసి.. మహిళను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

శభాష్... ప్లేయర్స్

న్యూఢిల్లీ : చైనాలోని హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత ప్లేయర్లు రాణిస్తున్నారు. సెప్టెంబర్ 23 నుంచి జరుగుతున్న ఈ క్రీడల్లో భారత ప్లేయర్లు ఇప్పటికే 16 గోల్డ్, 26 సిల్వర్, 31 బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు. అక్టోబర్ 8 వరకు జరిగే ఆసియా క్రీడల్లో మన ప్లేయర్లు మరిన్ని మెడల్స్ గెలిచే అవకాశం ఉంది. అయితే ఆసియా క్రీడల్లో భారత్ ఇన్ని మెడల్స్ గెలవడం ఇదే మొదటి సారి కావడం విశేషం. చివరిసారిగా భారత్ 2018 ఆసియా క్రీడల్లో 70 మెడల్స్ గెలుచుకుంది. ఇందులో 16 గోల్డ్, 23 సిల్వర్, 31 బ్రాంజ్ ఉన్నాయి. ఇలా గత రికార్డులను బ్రేక్ చేసి 70 ప్లస్ మెడల్స్‌ని భారత ప్లేయర్లు గెలిచిన సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. 'ఆసియా క్రీడల్లో భారత్ ముందెన్నడూ లేనివిధంగా ప్రకాశిస్తోంది. భారత్ సాధించిన 71 పతకాలు మన అథ్లెట్ల అసమానమైన అంకితభావం, క్రీడా స్ఫూర్తికి నిదర్శనం. ఇది భారత్‌కి అత్యుత్తమ మెడల్స్ గణాంకాలు. భారత్ గెలిచిన ప్రతి పతకం మన అథ్లెట్ల కృషి, అభిరుచి గురించి చాటిచెబుతోంది.

ఇది యావత్ దేశం గర్వించదగ్గ క్షణం. భారత క్రీడాకారులకు అభినందనలు' అంటూ ప్రధాని మోదీ తెలిపారు.అలాగే అంతకముందు ఆసియా క్రీడల్లో అర్చరీలో గోల్డ్ మెడల్స్ సాధించిన భారత ఆర్చర్లు ఓజాస్ డియోటాలే, జ్యోతి సురేఖ వెన్నమ్ జోడిని కూడా ప్రధాని మోదీ అభినందిస్తూ ట్వీట్ చేశారు. భారత ఆర్చర్ల అసాధారణ నైపుణ్యం, ఖచ్చితత్వం, కృషి కారణంగానే ఇలాంటి గొప్ప ఫలితం సాధ్యమైందని పేర్కొన్నారు.

కెమిస్ట్రిలో ముగ్గురికి నోబెల్

న్యూఢిల్లీ : మౌంగి బావెండి, లూయిస్ బ్రూస్, అలెక్సీ ఎకిమోవ్ అనే ముగ్గురు శాస్త్రవేత్తలు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందారు. "క్వాంటం డాట్‌ల ఆవిష్కరణ, సంశ్లేషణ" కోసం రసాయన శాస్త్రంలో మౌంగి బావెండి, లూయిస్ బ్రూస్ , అలెక్సీ ఎకిమోవ్‌లకు నోబెల్ బహుమతి లభించింది. ఈ ఏడాది నోబెల్ కెమిస్ట్రీ బహుమతి గ్రహీతల పేర్లు లీక్ అయినట్లు, గ్రహీతలను ప్రకటించడానికి కొన్ని గంటల ముందు స్వీడిష్ మీడియా సంస్థలు బుధవారం ప్రచురించాయి. నోబెల్ లీక్‌లు చాలా అరుదు, వివిధ బహుమతులు ప్రదానం చేసే అకాడమీలు విజేతల పేర్లను ప్రకటనల వరకు తెలియకుండా ఉంచడానికి చాలా కష్టపడతాయి. ఆధునిక ఒఇఆ టెలివిజన్ స్క్రీన్‌లు, సోలార్ ప్యానెల్‌లు, వైద్యంలో క్వాంటం డాట్‌లు విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి, ఇక్కడ అవి కణితులను తొలగించడంలో సర్జన్లకు మార్గనిర్దేశం చేయడంలో సహాయపడతాయి.నోబెల్ బహుమతి 11 మిలియన్ స్వీడిష్ క్రోనార్ (వ1 మిలియన్) నగదు బహుమతిని కలిగి ఉంటుంది. ఈ నోబెల్? అవార్డులను 1901 నుంచి ఇవ్వడం మొదలుపెట్టారు. స్వీడెన్?కు చెందిన దిగ్గజ వ్యాపారవేత్త, అపర కుబేరుడు ఆల్?ఫ్రెడ్? నోబెల్? వీటిని ఇచ్చేవారు. ఆయన మరణం తర్వాత కూడా ఈ అవార్డులను కొనసాగిస్తున్నారు.ఆల్ఫ్రెడ్ నోబెల్ 1896 సంవత్సరంలో మరణించారు. వైద్యం, శాస్త్రం, సాహిత్యం, శాంతి, ఆర్థిక విభాగాల్లో నోబెల్? బహుమతిని ప్రకటిస్తారు. ఈసారి వైద్య రంగంతో ఈ ఈవెంట్? మొదలైంది. గురువారం సాహిత్యానికి నోబెల్ బహుమతిని ప్రకటిస్తారని తెలిసిన విషయమే. అదే సమయంలో శుక్రవారం నోబెల్ శాంతి బహుమతిని, అక్టోబర్ 9న ఆర్థిక శాస్త్ర బహుమతిని ప్రకటించనున్నారు. ఫిజిక్స్, మెడిసిన్ విభాగాల్లో అవార్డులు ప్రకటించిన తర్వాత ఈ వారంలో ప్రదానం చేసిన మూడో నోబెల్ కెమిస్ట్రీ రంగంలో ఉంటుంది. ఫిజిక్స్ విభాగంలో ముగ్గురికి నోబెల్ ప్రైజ్ ఇవ్వనున్నారు. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 2023 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పియరీ అగోస్టినీ, ఫెరెన్క్ క్రౌజ్, అన్నే ఎల్'హుల్లియర్‌లకు అందించాలని నిర్ణయించింది. ఇంతకుముందు కాటలిన్ కారికో, డ్రూ వీస్‌మాన్ వైద్య రంగంలో 2023 నోబెల్ బహుమతిని అందుకున్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామ సభ

అరకులోయ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామసభ చక్కటి వేదిక అని గన్నెల సర్పంచ్ శెట్టి బొజ్జ అన్నారు. బుధవారం గన్నెల గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామ సభకు ముఖ్య అధ్యక్షత వహించిన సర్పంచ్ శెట్టి బొజ్జ మాట్లాడుతూ గ్రామంలో నెల కొన్న డ్రైనేజ్ సమస్యలు, వీధిలైట్లు, సిసి రోడ్లు జాతీయ గ్రామిణ ఉపాధి హామీ పథకం కొత్త పనుల కొరకు వార్షిక ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు మిగతా సమస్యలను త్వరలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. అలాగే గ్రామాన్ని అభివృద్ధి సంక్షేమ వైపు పనిచేసేలా కృషీ చేస్తామని ఆయన పేర్కన్నారు. అనంతరం వైసిపి యువ నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కలిసి ప్రతి ఒక్క కుటుంబాన్ని సందర్శించి వారి రోగాలను గుర్తించి వారికి ఉచితంగా వైద్య సదుపాయం కల్పించాలని ఆయన కోరారు.అలాగే దశాల వారీగా గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, రాజేంద్ర, వైస్. సర్పంచ్ చిన్నరావు వార్డు సభ్యులు వాసన్ కుమార్ వైసిపి నాయకులు సచివాలయ సిబ్బంది,,అంగన్వాడి ఆయాలు ,ఆశ వర్కర్లు, సచివాలయ కన్వీనర్, గృహ సారధులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రజకులలకు సౌలభ్యంగా ఉండేందుకే

మోడరన్ ధోబి ఘాట్లు

స్వయం పాలనలో కులవృత్తులకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ , పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ 34వ డివిజన్ గోదాంగడ్డలో 2 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన యాంత్రికృత దోబీఘాట్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు... రజకులకు 250 యూనిట్ల విద్యుత్ అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్ కే దక్కుతుందన్నారు. అంతే కాకుండా నిత్యం రెక్కల కష్టం చేసుకుని... బట్టలు ఉతికే రజకులకు సౌలభ్యంగా ఉండేందుకు మోడరన్ ధోబి ఘాట్లను అందుబాటులోకి తీసుకవచ్చుమాన్నారు. రజక బిడ్డలు యాంత్రికృత దోబీఘాట్లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో ఎల్ఎండి డ్యాం లో రజక బిడ్డలు అష్ట కష్టాలు పడుతూ బట్టలుతుకుతుంటే బాధగా అనిపించేదన్నారు మంత్రి గంగుల. డ్యామ్ నీళ్ళలో బట్టలుతుకుతుంటే... కరీంనగర్ వాసుల సూటిపోటి మాటలతో ఇబ్బందులు పడేవారన్నారు. కాని ఇప్పుడు రజకుల కోసం యాంత్రికృత ధోబిఘాట్లతో తక్కువ నీటి ఖర్చుతో ఎక్కువ బట్టలు ఉతికి అవకాశం లభించిందన్నారు. సమైక్య పాలనలో బట్టలు ఉతికేందుకు నీళ్లు సరిగ్గా లేక రజకులు అనారోగ్యానికి గురైన రోజులుండేవని ఆవేదనవ్యక్తం చేశారు. ఆధునిక దోబీ ఘాట్లలో గంటకు 240 బట్టలు... రోజుకు 2500 బట్టలు ఉతికే అవకాశం ఉందని... ఈ అవకాశాన్ని రజకులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో బట్టలను బండకేసి బాధడంతో బట్టలు చెడిపోయే ప్రమాదం ఉండేదని... కానీ ఆధునిక దోబీ ఘాట్లతో ఆ పరిస్థితి లేకుండా పోయిందన్నారు.

వాతావరణంతో సంబంధం లేకుండా దోబీ ఘాట్లలో ఎప్పుడైనా బట్టలు ఉతుక్కోవచ్చని... అక్కడే డ్రై చేసుకుని... ఇస్త్రీ కూడా చేసుకోవచ్చన్నారు. నగరవాసులకు సౌలభ్యంగా ఉండేలా నగరం నలువైపుల ఆధునిక దోభీ ఘాట్లను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ఉద్ఘాటించారు. సమైక్య పాలనలో కరీంనగర్ లోని రోడ్లు ఎలా ఉండేవో... ఇప్పుడు స్వయంపాలనలో రోడ్లు ఎలా ఉన్నాయో ఒకసారి గమనించాలని కోరారు. స్వాతంత్రం వచ్చిన 70 సంవత్సరాల పాలనలో గత పాలకులకు కరీంనగర్లో రోడ్లు నిర్మించాలని మనస్సు రాలేదని... గుంతల మయమైన రోడ్లు దుర్గంధాన్ని వెదజల్లే డ్రైనేజీలతో నగరవాసులు పడ్డ ఇబ్బందులు... వంగి పోయిన విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారిన పరిస్థితులు ఇప్పటికి గుర్తున్నాయన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

రామాయంపేట మెదక్ జిల్లా రామాయంపేటలో ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని రామాయంపేట పట్టణంలో షాపులలో భిక్షాటన చేసి నిరసనలు తెలిపారు.గత 10 రోజులుగా తెలంగాణ ఆశ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం 18000 చెల్లించాలని పిఎఫ్ సౌకర్యము ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ఎంతోమంది ఆశా వర్కర్లు ఎనలేని సేవలను అందించారని, కొందరు ప్రాణాలు సైతం కోల్పోయినా వారి కుటుంబాలకు ఎలాంటి బెనిఫిట్స్ అందలేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు.

చంద్రబాబు కోసం మైనారిటీల నిరాహార దీక్ష

పాలకొల్లు చంద్రబాబు నాయుడు, టిడిపి పార్టీ పై ముస్లిం మైనార్టీ సోదరులు అభిమానంతో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం ముస్లిం మైనారిటీలు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడం ఖాయం అని అధికారం చేపట్టిన వెంటనే ముస్లిం సోదర సమస్యలన్నీ పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

అడవిపాలెంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పాలకొల్లు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశ్యముతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని పాలకొల్లు వైసిపి ఇన్చార్జ్ గుడాల గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. అడవి పాలెం ,ఆగరు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడాలి. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎడ్ల తాతాజీ, గుణ్ణం నాగబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విపక్ష నేతలపై కేసులు ఎత్తివేయాలి

నరసాపురం ప్రతిపక్ష నాయకులను జైల్లో పెడితే ఎన్నికలలో సునాయాసంగా గెలవ గలమన్న దురాలోచనతోనే ముఖ్యమంత్రి జగన్ మెహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయించారని ఎన్నారై,టిడిపి నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను విడుదల చేయాలని గత 24 రోజులుగా టిడిపి నాయకులు కార్యకర్తలు చేస్తున్న దీక్షా శిబిరానికి ఎన్నారై కొవ్వలి రామ్మోహన్ నాయుడు తన అనుచరులతో ర్యాలీగా వచ్చి దీక్షా శిబిరంలో విన్నూత్న నిరసన చేసారు.ప్రతిపక్ష నేతనలను అక్రమంగా జైలులో విధంగా తమ చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలిపారు..ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని ప్రజలు ప్రజాస్వామ్యంగా ఎన్నుకున్న ప్రభుత్వంలో తమ భావ స్వేచ్ఛను కోల్పోయారని అన్నారు.రాష్ట్రం లో ప్రజలు తమ భావాలను వ్యక్తపరచలేకపోతున్నారని అలా చేస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. ముఖ్యమంత్రి జగన్ రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు పై గెలుపొందలేకే కక్ష పూరితమైన అరెస్టులు చేస్తున్నారని దీనిని ప్రజలకు గమనిస్తున్నారని. రానున్న ఎన్నికలలో ప్రజలే ముఖ్యమంత్రి జగన్ కు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. రానున్నది తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు.డా.శిరిగినీడి రాజ్య లక్ష్మి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం

మదనపల్లె టిడిపి నాయకుల పై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామచినబాబు విమర్శించారు.అన్నమయ్యజిల్లా మదనపల్లె సబ్ జైలులో రిమాండ్ నందున్న టిడిపి నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచినబాబు మాట్లాడుతూ టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసుల సహకారంతో ప్రతిపక్షాల పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం దారుణమన్నారు. అరెస్టు అయిన ప్రతి ఒక టిడిపి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

కేంద్రమంత్రి కుమారుడిపై

కఠిన చర్యలు తీసుకోవాలి

మదనపల్లె ఢిల్లీ లో కారు నడిపి రైతులను చంపిన మంత్రి కుమారుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. నేడు మదనపల్లె మార్కెట్ యార్డు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరసన తెలియజేస్తున్న రైతుల పై నుండి కారు నడిపి వారి మృతికి కారణమైన మంత్రి కుమారుడి కేసు దర్యాప్తును ముమ్మరం చేసి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ముక్కంటి ఆలయంలో ఇంగ్లాండ్ దేశస్తులు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయం లో బుదవారం రాహుకాలంలో ఇంగ్లాండ్ విదేశీయులు సుమారు 25 మంది శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

ఒకే కుటుంబానికి చెందిన.

ఇరు వర్గాల ఘర్షణలో ఒకరి మృతి

జగ్గంపేట (గండేపల్లి) : గండేపల్లి మండలం పి. నాయికంపల్లి గ్రామ నికి చెందిన పంచాయతీ స్వీపర్ గా పనిచేస్తున్న గంధం అబ్బులు బ/నీ మరిడియ్య బఞ మాదిగ తన ఇంటికి ఎదురుగా గల తన దగ్గర బంధువైన గంధం విజయకుమార్. భార్యతో గొడవ పడి తిడుతుండగా గంధం అబ్బులు మధ్యలో జోక్యం చేసుకుని ఎందుకు అలా తిడుతున్నావు అని అడగగా, విజయకుమార్ నీకేంటి సంబంధం నా భార్యను నేను తిట్టుకుంటున్నానని అన్నట్లు అంతట వారిద్దరికి మాట పెరిగి విజయ గంధం అబ్బులను కర్రతో తలపై కొట్టినట్లు, అలాగే గంధం అబ్బులు కర్రతో విజయరావు తలపై కొట్టగా అతని తలకు బలమైన రక్తపు గాయం అవ్వగా విజయకుమార్ వైద్యం చేయిం చుకున్న అనంతరం విజయకుమార్ మరియు అతని బంధువులైన గంధం శాంతమ్మ, ముప్పిడి వెంకటలక్ష్మి, వేమగిరి వరలక్ష్మి, కొమ్ముకూరి బేబమ్మ, గంధం సుబ్బమ్మ అనువారు.గంధం అబ్బులు ఇంటికి వెళ్లి కర్రలు,గునపాలతో దాడి చేసి కొట్టగా గంధం అబ్బులకు బలమైన రక్తపు గాయములు అయ్యి అక్కడికక్కడే చనిపోయినట్లుగా మృతిని భార్య కృపావతి ఇచ్చిన ఫిర్యాదు పై గండేపల్లి ఎస్సై శ్రీ వై గణేష్ కుమార్ గారు కేసు నమోదు చేయగా.. జగ్గంపేట అఐ. ః. సూర్య అప్పారావు . గండేపల్లి ఎస్సై వై గణేష్ కుమార్ .సంఘటన స్థలాన్ని పరిశీలించి, రక్త బంధువులు మరియు ప్రత్యక్ష సాక్షుల

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆప్ ఎంపీ అరెస్ట్

కేసుతో పాటు దానితో ముడిపడి ఉన్న మనీ లాండరింగ్ కేసులో కావాల్సిన ఆధారాల కోసం ఈడీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున ఎంపీ సంజయ్ సింగ్ ఇంట్లోకి వెళ్లిన ఈడీ అధికారులు సుదీర్ఘ సోదాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఎంపీని అరెస్ట్ చేశారు. అయితే ఢిల్లీ లిక్కర్ కేసులో తనను కూడా ఈడీ అధికారులు విచారణ జరుపుతారని గతంలోనే వెల్లడించిన ఎంపీ సంజయ్ సింగ్ తన ఇంటి ముందు వెల్కమ్ ఈడీ అంటూ పోస్టర్ కూడా పెట్టడం గమనార్హం. మరోవైపు ఈ కేసులో ఢిల్లీ మాజీ మంత్రి, ఆప్ నేత మనీశ్ సిసోడియా ప్రస్తుతం జైలులోనే ఉన్నారు. ఫిబ్రవరిలో మనీశ్ సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేయగా.. ఆయన పలుమార్లు తనకు బెయిల్ ఇవ్వాలని కోరినా న్యాయస్థానాలు ఆ అప్పీళ్లను తిరస్కరించాయి. దీంతో ఆయన దాదాపు 8 నెలలుగా జైలులోనే ఉంటున్నారు. 2021లో ఢిల్లీ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో మద్యం విక్రయాలకు సంబంధించిన ఒక పాలసీని ప్రవేశపెట్టింది. అందులో అవకతవకలు ఉన్నాయని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఇచ్చిన ఫిర్యాదుతో సీబీఐ, ఈడీ రంగంలోకి దిగాయి. అప్పటి నుంచి ఈ కేసుకు సంబంధం ఉన్న వారిని విచారణ జరపడం, అరెస్ట్ చేయడం వంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్‌ను ఈ ఏడాది ఏప్రిల్‌లో 9 గంటల పాటు ఈడీ అధికారులు ప్రశ్నించారు.

ఆలస్యంగా కాంగ్రెస్ జాబితా.?

ఒకే దరఖాస్తు రావడంతో వీరి అభ్యర్థిత్వానికి హైకమాండ్ ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. మరో నియోజకవర్గాల్లో అభ్యర్థుల జాబితా కొలిక్కి వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరో 30 నియోజకవర్గాల్లో టికెట్ల కోసం గట్టి పోటీ ఉండడంతో మరొకసారి సర్వేలు నిర్వహించాలని స్క్రీనింగ్ కమిటీ నిర్ణయించింది. ఈ నెల 7వ తేదీన పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరుగుతుందని అంచనా వేసినా, అది వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఈ నెల రెండో వారంలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై తెలంగాణతో పాటు మిగిలిన రాష్ట్రాలకు అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకుంటుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిటీ తేదీ ఖరారైన వెంటనే, స్క్రీనింగ్ కమిటీ సమావేశమై మొదటి జాబితాకు దాదాపు 70 నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

27 నియోజకవర్గాలల్లో సర్వేలు

సూర్యాపేట, జనగామ, ఖైరతాబాద్, ఎల్బీనగర్, జూబ్లీహిల్స్, మిర్యాలగూడ, భువనగిరి తదితర 27 నియోజకవర్గాలల్లో సర్వేలు జరిగినట్లు సమాచారం. గెలుపే లక్ష్యంగా పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో కూడా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఆలస్యం కావడం పార్టీ గెలుపుపై ఆ ప్రభావంతీవ్రంగా చూపినట్లు రాష్ట్ర నాయకత్వం అంచనా వేస్తుంది. అలాంటప్పుడు ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన చేయాలని భావిస్తున్నప్పటికీ అవకాశాలు కనిపించడం లేదని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూలు తేదీ ఆలస్యం అయ్యేటట్లయితే షెడ్యూల్ కన్నా ముందే మొదటి జాబితా విడుదలయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ప్రత్యర్థులను ఇరుకున పెట్టేలా కేసీఆర్ వ్యూహాలు

గులాబీ బాస్ కేసీఆర్ ఒకే సారి 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారం మునిగిపోయారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ నోటిఫికేషన్ విడుదలకు ముందే కొత్త కొత్త అస్త్రాలతో ప్రతిపక్షాలను ఇరుకున పెట్టేలా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు మరిన్ని కొత్త పథకాలను ప్రకటిస్తారని, ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అవడం గ్యారెంటీ అంటూ మంత్రి హరీశ్ రావు ఇప్పటికే ప్రకటించేశారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటన ఆలస్యం అవుతుండటంతో నేతల్లో ఊపిరి తీసుకోలేకపోతున్నారు. తమ సీటు వస్తుందా రాదా.? అన్న టెన్షన్ లో మునిగిపోయారు.

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని పాలమూరు సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. ప్రధాని ప్రకటించిన రెండ్రోజులకే గిరిజన వర్సిటీకి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం ఈ బిల్లుపై నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపింది. ములుగు జిల్లాలో రూ. 900 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ వర్సిటీకి గిరిజనుల ఆరాధ్యదైవమైన సమ్మక్క, సారక్క పేర్లను పెట్టారు. ఏపీ, తెలంగాణ కృష్ణా జలాల వివాదంపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణ వాటాలు తేల్చాలని ట్రైబ్యునల్ కు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కొత్త నిబంధనలు రూపొందించాలని ట్రైబ్యునల్ ను కేంద్రం ఆదేశించింది. కృష్ణా జలాల్లో తమ వాటా తేల్చాలని తెలంగాణ కోరుతున్నట్లు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు. దీంతో ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల వివాదం కొలిక్కిరానుంది. తెలంగాణ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ చీఫ్, సీఎం కేసీఆర్ బీజేపీపై తెలంగాణ విషయంలో ఈ మూడు అంశాల్లోనే తీవ్ర విమర్శలు చేస్తూ ఉంటారు. పసుపు బోర్డు హామీ బీజేపీ చాలా సార్లు ఇచ్చింది. గత ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసిన ధర్మపురి అర్వింద్ బీజేపీని గెలిపిస్తే పసుపుబోర్డు ఏర్పాటు చేస్తామని రైతులకు బాండ్ కూడా రాసిచ్చారు. కానీ తర్వాత స్పైసిస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని మాత్రమే ఏర్పాటు చేయడంతో బీజేపీపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. అప్పట్లో బీజేపీ ముఖ్య నేతలందరూ వచ్చి పసుపుబోర్డు హామీ ఇచ్చారు.. పార్లమెంట్ లోనూ పసుపుబోర్డు ఏర్పాటు చేయడం సాధ్యం కాదన్నారు. కానీ ఇప్పుడు ఎన్నికలకు ముందు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేబినెట్ లో కూడా ఆమోదించారు. గిరిజన వర్సిటీ చాలా కాలంగా పెండింగ్ లో ఉంది. ఇది విభజన చట్టంలలో హామీ. ఎన్నికలకు వెళ్లే ముందు ఈ హామీని నెరవేరస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకం జరగాల్సి ఉంది. 2014లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విడిపోయాయి. ఉమ్మడి రాష్ట్రానికి ముందు నుంచి ఉన్న 811 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలు పంచుకున్నాయి. ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అనుకున్నారు. ఇది తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. ఇది కేవలం ఒప్పందం మాత్రమే. తీర్పు కాదు. విభజన చట్టం కింద కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డే నీటిని పంచుతోంది. అయితే విడిపోయిన తరువాత నీటి పంపకాలు కూడా కొత్తగా చేపట్టాలని తెలంగాణ కోరింది. అంతకుముందు తీర్పుల సమయంలో తెలంగాణలేదు కాబట్టి, తెలంగాణ వాదన వినేలా కొత్త ట్రిబ్యునల్ కావాలని తెలంగాణ వాదించింది. అందుకోసం కొత్తగా ట్రిబ్యునల్ వేయాలని 2014లో కేంద్రానికి లేఖ రాసింది తెలంగాణ ప్రభుత్వం. లేదంటే ఉన్న ట్రిబ్యునలే కొత్తగా నీటి పంపకాలు చేయాలని డిమాండ్ చేసింది. ఇప్పుడా డిమాండ్ ను అంగీకరించి కేంద్రం కొత్త ట్రిబ్యూనల్ ఏర్పాటు చేసింది.

తెలంగాణలో మొత్తం ఓటర్లు 3.17 కోట్లు

ఉన్న ఓట్లు, కొత్తగా దరఖాస్తు చేస్తున్నవాటిని ప్రక్షాళన చేసిన తర్వాత తెలంగాణలో మొత్తం 3 కోట్ల 17 లక్షల 17 వేల 389 ఓట్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అయితే ఈ ప్రక్షాళనలో ఏకంగా 22 లక్షల 2168 ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. అయితే ఈ ఓట్లను తొలగించడానికి ఆయా రకాల కారణాలను పరిగణలోకి తీసుకున్నట్టు చెబుతోంది ఈసీ. మరణించిన వాళ్లు, డూప్లికేట్ ఓట్లు, సరైన ధ్రువపత్రాలు లేకపోవటం ఇలా పలు కారణాల దృష్ట్యా ఓట్లు తొలిగించినట్టు అధికారులు చెప్తున్నారు.

ఇదిలా ఉంటే తెలంగాణలో ఉన్న మొత్తం ఓటర్లలో మహిళా ఓటర్లు కోటీ 58 లక్షల 43 వేల 339 (1,58,43,339) మంది ఉండగా పురుష ఓటర్లు కోటి 58 లక్షల 71 వేల 493 (1,58,71,493) మంది ఉన్నట్లు ఓటర్ల జాబితాలో అధికారులు పేర్కొన్నారు. ఇక మొత్తం ఓటర్లలో ట్రాన్స్‌జెండర్ల సంఖ్య 2,557 మందిగా ఉన్నట్టు స్పష్టం చేశారు. మరోవైపు జాబితాలో సర్వీస్ ఓటర్లు 15,338 మంది, ఓవర్సీస్ ఓటర్లు 2,780 మంది ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే ఇందులో జన్యూన్ ఓట్లు కూడా పోయే అవకాశం లేకపోలేదు. అందుకే మీరూ మీ ఓటు ఉందో.. కట్ అయ్యిందో ఓసారి చెక్ చేసుకోండి. మీ ఓటు స్టేటస్ చెక్ చేసుకోవాలంటే ఎలెక్టోరల్ సెర్చ్ లింక్ క్లిక్ చేసి మీ వివరాలు ఎంటర్ చేస్తే చాలు మీ ఓటు ఉందో పోయిందో ఇట్టే తెలిసిపోతుంది.

ఆయన ఇటు.. ఈయన అటు

తిరిగి విజయవాడకు రానున్నారు. రేపు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న తన తండ్రి చంద్రబాబుతో ములాఖత్ కానున్నారు. న్యాయపరంగా ఎలా ముందుకెళ్లాలనే విషయాలతో పాటు పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చంద్రబాబుతో చర్చించనున్నారు.

మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై అక్టోబర్ 9న సుప్రీంకోర్టులో విచారణ జరగనున్న నేపథ్యంలో మళ్లీ లోకేష్ ఢిల్లీ వెళ్లనున్నారు. అయితే ఈ కేసులో సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట లభిస్తుందని టీడీపీ వర్గాలు ఆశలు పెట్టుకునున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును బట్టి తదుపరి కార్యాచరణను రూపొందించుకోవాలనే ఆలోచనలో లోకేష్ ఉన్నట్టు తెలుస్తోంది. కాగా ఈ సమయంలో సీఎం జనగ్ కేంద్ర పెద్దలతో భేటీ కానుండటం రాష్ట్ర పరిస్థితులను వివరించనుండటంతో ఎలాంటి పరిణామాలు ఎదురవనున్నాయన్నది సర్వత్రా ఉత్కంఠగా మారింది. అయితే ఈయన అటు, ఆయన ఇటు రావటం మళ్లీ ఆయన ఇటొచ్చే సమయానికి ఈయన అటు వెళ్లటం, యాదృశ్చికమో కాకతాళీయమో కానీ, ఈ పయనాలు మాత్రం ఇప్పుడు ఏపీలో చర్చకు తెరలేపాయి.

జగన్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కాదు, రాష్ట్రానికి విపత్తు

టీడీపీకి మద్దతు ఇవ్వడం తప్పులేదన్నారు పవన్ కల్యాణ్. టీడీపీ అనుభవం, జనసేన పోరాట పటిమ జగన్ ను పాతాళానికి తొక్కేయవచ్చని స్పష్టం చేశారు. టీడీపీ బలహీనమైన పరిస్థితుల్లో ఉన్నపుడు, మీ పార్టీ అనుభవం రాష్ట్రానికి అవసరమని తాను మద్దతు తెలిపినట్లు వెల్లడించారు. అయితే పవన్ పొరపాటున ఈ వ్యాఖ్యలు చేశారా, లేక ఎన్డీఏ నుంచి తప్పుకోనున్నట్లు సంకేతాలు ఇచ్చారా అనే చర్చ మొదలైంది. ఏపీలో ఏం జరుగుతుందో ప్రధానికి తెలియదా అని అన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ప్రధానికి తెలిసిన వ్యక్తిని ఇంత ఇబ్బంది పెడితే సామాన్యుడి పరిస్థితి ఏంటి ? ప్రశ్నించారు. తాను ఎప్పుడు ప్రధానికి కంప్లయింట్ చేయలేదన్నారు. కేసులకు భయపడే వాడినైతే రాజకీయాల్లోకి రానన్నారు. వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునేది లేదన్న పవన్, నాపై కేసులు పెట్టుకోవచ్చని, ఎక్కడికైనా వస్తానని స్పష్టం చేశారు. తాను ప్రజారాజ్యం యువ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నపుడు, జగన్ రాజకీయాల్లోనే లేదని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డితోనే గొడవ పెట్టుకున్నానన్న పవన్, ఎవరికి భయపడనని స్పష్టం చేశారు.

జగన్‌ది రూపాయి పావలా ప్రభుత్వం

జగన్‌ది రూపాయి పావలా ప్రభుత్వమన్నారు జనసేనాని పవన్ కల్యాణ్. వచ్చే ఎన్నికల తర్వాత జనసేన-టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓట్లు వేయించుకునేందుకే, వైసీపీ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. నిధుల మళ్లింపులో రాష్ట్రానిదే అగ్రస్థానమని కేంద్రం చెప్పిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బాగుండాలంటే కులాలను దాటి రాజకీయాలు ఉండాలన్నారు పవనల్ కల్యాణ్. బీసీలను బీసీల చేత, కమ్మ వారిని కమ్మ వారి చేత తిట్టిస్తారని అన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. రాష్ట్ర యువత కూడా కులాలకు అతీతంగా ఆలోచించాలన్న ఆయన, మన మధ్య ఉన్న విభేదాలు పాలసీల వరకే పరిమితం చేసుకోవాలని, రాష్ట్ర ప్రయోజనాలు వచ్చేసరికి మనమంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేతలను ఆయా కులాల వారితో తిట్టించడం జగన్ నైజమన్న పవన్ కల్యాణ్, జగన్‌కు ఒంట్లో పావలా దమ్ము లేదన్నారు.

సోనియాకు భయపడ్డారు

సోనియా గాంధీ చూస్తారని భయపడి చాటుగా ప్లకార్డు పట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు పవన్ కల్యాణ్. కొత్త పాస్ బుక్ కు 10వేలు, రొయ్యల చెరువు ట్రాన్స్ ఫార్మర్ వేయించుకోవాలంటే 2లక్షలు లంచం వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అది కూడా ఇష్టమొచ్చిన కంపెనీ ట్రాన్స్ ఫార్మర్ వేయించుకుంటే ఒప్పుకోరని అన్నారు. తీర ప్రాంతాలను దోచేశారన్న పవన్ కల్యాణ్, ఇసుక దిబ్బలను తవ్వేశారని ఆరోపించారు. మడ అడవులను ధ్వంసం చేసి, అక్రమంగా రొయ్యల చెరువులు పెట్టుకున్నారని విమర్శించారు. మడ అడవులపై గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి పోరాటం చేస్తున్న జనసైనికులపై పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు.

బంగారు భవిష్యత్ కాదు...ఆయనో విపత్తు

జగనన్న ఏపీ బంగారు భవిష్యత్తు కాదని, ఆయనో విపత్తు అని విమర్శించారు పవన్ కల్యాణ్. 28 లక్షల ఇళ్లు కడతామని చెప్పి, 3 లక్షల ఇళ్లే కట్టారని తెలిపారు. ఇళ్ల పేరుతో రూ.4 వేల కోట్లు దోచేశారని నివేదికలే చెబుతున్నాయని పవన్ అన్నారు. కొనకళ్ల నారాయణపై దాడి, తనకు చాలా ఆవేదన కలిగించిందన్నారు. ప్రజలను కులాలుగా విడదీసి నేను రాజకీయాలు చేయనన్న పవన్, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరినీ చూస్తానన్నారు. ఏపీ ప్రజలు గర్వంగా తలెత్తుకుని బతకాలనేదే తన ఆశయమని ప్రకటించారు. కేంద్రం నుంచి వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వైసీపీ నేతలు సగానికి సగం దోచుకున్నారని జనసేనాని పవన్ కల్యాణ్ ఆరోపించారు. జనసైనికులు మట్టి తవ్వకాలు అడ్డుకుంటే హత్యాయత్నం కేసులు పెట్టారని విమర్శించారు. ఎదురు తిరిగి మాట్లాడితే దేశద్రోహం కేసులు పెట్టిందని మండిపడ్డారు.

చంద్రబాబు పిటిషన్లపై విచారణ నేటికీ వాయిదా

పారిపోయారని వారితో చంద్రబాబుకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. వారిద్దరూ ఐటీ నోటీసుల్లో ఉన్న వారేనా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. చంద్రబాబు జైల్లో ఉండగానే సాక్షుల్ని ప్రభావితం చేస్తున్నారని బెయిల్ ఇస్తే ఇంకా ప్రభావితం చేస్తారని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. అయితే జైల్లో ఉన్న వ్యక్తి సాక్షుల్ని ఎలా ప్రభావితం చేస్తారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఏదైనా ప్రభుత్వ స్కీంలో స్కాం జరిగితే హెచ్‌వోడీని బాధ్యుడ్ని చేస్తారా ముఖ్యమంత్రిని బాధ్యుడ్ని చేస్తారా అని
న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు.

కేబినెట్ నిర్ణయానికి చంద్రబాబును

ఎలా బాధ్యుడ్ని చేస్తారని చంద్రబాబు లాయర్ వాదన

ఉదయం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తరపున ప్రమోద్ కుమార్ దూబే వాదనలు వినిపించారు. స్కిల్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తప్పిదం ఏమీ లేదు అని అన్నారు. అప్పటి ఆర్థిశాఖ ఉన్నతాధికారి సునీత గుజరాత్ వెళ్లి స్కిల్ డవలప్‌మెంట్‌పై అధ్యయనం చేశారు అని న్యాయవాది దూబే వాదనలు వినిపించారు. సునీత అధ్యయనం చేసి సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అభ్యంతరం తెలపలేదు. ఎలాంటి అభ్యంతరం లేకుండా ఆమోదం పొందిందన్న ఆధారాలు ఉన్నాయి అని కోర్టులో దూబే వాదనలు వినిపించారు. కాస్ట్ ఎవాల్యూషన్ కమిటీలో చంద్రబాబు నాయుడు లేరు అని కోర్టు దృష్టికి తెలిపారు. ఈ కమిటీలో ఉన్న భాస్కరరావు ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారని వాదించారు. సుప్రీంకోర్టు నవంబర్ 16 వరకు మధ్యంతర బెయిల్‌ను పొడిగించిందని వాదించారు. చంద్రబాబు నాయుడుకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని కోర్టులో వాదించారు. అరెస్ట్ చేసిన తర్వాతే చంద్రబాబు నాయుడును విచారించారని వాదించారు. ఇప్పటికే రెండు రోజులపాటు చంద్రబాబును సీఐడీ కస్టడీ తీసుకుని విచారణ చేపట్టిందని మళ్లీ కస్టడీ ఎందుకు అని దూబె వాదించారు. కేబినెట్ ఆమోదం పొందాకే సీమెన్స్ ప్రాజెక్టు అమల్లోకి వచ్చిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేబినెట్ నిర్ణయంపై చంద్రబాబుపై ఎలా కేసు పెడతారు అని ప్రమోద్ కుమార్ దూబే వాదనలు వినిపించారు.

నేడు ఉదయం విచారణ

ఏఏజీ వాదనలు విన్న తర్వాత విచారణను నేటికి వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి చెప్పారు. అయితే ఆలస్యమైనా విచారణ పూర్తి చేయాలని చంద్రబాబు తరపు లాయర్ కోరారు. తనకు కొన్ని అనుమానాలు ఉన్నాయని నేటి ఉదయం పదకొండు గంటలకు విచారణ చేస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి చెప్పి వాయిదా వేశారు. నేడు ఉదయం చంద్రబాబు కస్టడీ, బెయిల్ పిటిషన్లపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

తర్వలోనే బీఆర్ఎస్ మేనిఫెస్టో

మంత్రి హరీష్ కోస్గిలో 50 పడకల ఆసుపత్రిని మరోమంత్రి పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈనెల 16న శుభవార్త వినడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ముఖ్యంగా మహిళలకు అదిరిపోయే శుభవార్త వినిపిస్తామని చెప్పారు. మహిళల కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్, గృహలక్ష్మి ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నమని అన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేస్తామని మహిళలను మరింత బలోపేతం చేసే విధంగా మేనిఫెస్టో ఉంటుందని చెప్పారు. మహిళను ఆర్థికంగా బలోపేతం చేసే అంశాలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఉంటాయని అన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ఇదేనా.?

బీఆర్ఎస్ మేనిఫెస్టో కసరత్తు దాదాపు పూర్తైనట్లు సమాచారం. ముఖ్యంగా రైతులు, యువతతో పాటు మహిళలపై దృష్టి సారించి వారిని ఆకట్టుకునేలా పార్టీ ఎన్నికల హామీలు ఉండనున్నట్లు తెలిసింది. రైతులకు ఉచితంగా ఎరువులు అందించడం, నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్ల పెంపుదల, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పెంపుదల తదితర అనేక పథకాలు ఉన్నట్లు తెలిసింది. ఇక కర్ణాటక తరహాలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు సైకిళ్లు, శానిటరీ న్యాప్‌కిన్లు ఉచితంగా పంపిణీ చేసే ప్రతిపాదనను పార్టీ పరిశీలిస్తోంది.

రైతుబంధు తరహాలో రెండు వ్యవసాయ సీజన్లలో రైతులకు ఉచితంగా ఎరువులను ప్రకటించాలని సీఎం భావిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. రూ. లక్ష వరకు వ్యవసాయ రుణాల మాఫీ ఈసారి కూడా ప్రకటించనున్నట్లు సమాచారం. అన్ని రకాల ఆసరా పెన్షన్ మొత్తాలను రూ1,000 పెంచాలని కూడా సీఎం కేసీఆర్ యోచిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల వికలాంగుల పెన్షన్‌ను నెలకు రూ.3,016 నుంచి రూ. 4,016కు పెంచగా మిగతా వారికి కూడా రూ. 1000 పెంచేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

రాజన్న సిరిసిల్ల దేశంలో ఎక్కడా లేనివిధంగా విధంగా తెలంగాణలో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉంటూ ఆశీర్వదించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండా అరుణా రాఘవ రెడ్డి , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండా అరుణా రాఘవ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేతృతంలోని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడబిడ్డలకు కానుక బతుకమ్మ చీరలను ఏటా ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ చీరల పంపిణీ తో సిరిసిల్ల లోని పవర్ లూమ్ నేత కార్మికుల కుటుంబాలకు నిరంతరం ఉపాధి లభించింది ఆర్థికంగా బాగుపడ్డాయన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ తో పాటు మహిళా సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. న్యూట్రిషన్ ,కేసీఆర్ కిట్ , గృహలక్ష్మి వంటి అనేక కార్యక్రమాలను మహిళల పేరుతోనే ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ పేదల సర్కార్ గా పేరుపొందిందన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట మంత్రి కె తారకరామారావు నాయకత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో దేశానికే నమూనాగా ఈ జిల్లా సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే బతుకమ్మ పండుగకు జిల్లాలోని మహిళా ప్రజా ప్రతినిధులం అందరం బతుకమ్మ చీరలు ధరించి వేడుకల్లో పాల్గొంటామని చెప్పారు. రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ స్వరాష్ట్రం తెలంగాణలో ప్రభుత్వ ప్రత్యేక చొరవతో బతుకమ్మ పండుగ ప్రపంచ పండుగగా ఆవిర్భవించిందన్నారు. ఒకప్పుడు హైదరాబాదులో ఆంధ్ర మహిళలు బతుకమ్మ ఆడాలంటే నామోషీగా ఫీల్ అయ్యే పరిస్థితి నుంచి ఉత్సాహంగా, భక్తితో గౌరమ్మను పూజిస్తూ బతుకమ్మ వేడుకలను ఆడుకుంటున్నారని అన్నారు. తెలంగాణకే ప్రత్యేకించిన బతుకమ్మ పండుగకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. సహజంగా దేవునికి పూలను పెట్టి పూజిస్తామని, బతుకమ్మ పండుగ లో మాత్రం పూలకే పూజలు చేసే గొప్ప సంస్కృతి మనది అన్నారు. బతుకమ్మ పండుగకు ప్రతి ఏటా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలను కానుకగా అందజేస్తుందన్నారు. ఆడబిడ్డలకు కానుకగా అందించే బతుకమ్మ చీరల ద్వారా సిరిసిల్లలోని పవర్లూమ్ నేత కార్మికులు సుస్థిర ఆదాయం పొందుతున్నారని అన్నారు. గతం కంటే ఆకర్షణీయం గా బతుకమ్మ చీరలను తీర్చిదిద్దామని చెప్పారు. ఈ బతుకమ్మకు ప్రభుత్వం 25 రంగులలో, 25 డిజైన్లలో, 525 రకాల చీరలను రూపొందించి పంపిణీ చేస్తుందన్నారు. రెండు రోజులలో అందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూబతుకమ్మ చీరల పంపిణీ తో తెలంగాణ ఆడబిడ్డల మోముల్లో ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు, అదే సమయంలో నేతన్న కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించాలని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక అన్నగా ,మేనమామగా తెలంగాణ మహిళలకు బతుకమ్మ చీరలను ఏటా అందజేస్తున్నారని తెలిపారు . బతుకమ్మ చీరల ఆర్డర్ లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుంచి బయటపడి ఆత్మగౌరవంతో నేతన్నలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి అన్ని విధాలుగా అండగా నిలవాలని మహిళా లోకాన్ని ఆమె కోరారు. కార్యక్రమంలోగ్రంథాలయ సంస్థ చైర్మన్ అకునూరి శంకరయ్య , నాప్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్,సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, డిఆర్ డిఓ నక్క శ్రీనివాస్, చేనేత , జౌలి శాఖ జిల్లా అధికారి సాగర్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ ఆయాజ్,సెస్ డైరెక్టర్ లుస్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల్లో వణుకు మొదలైంది

- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కేటీఆర్ బహిరంగ సభకు వచ్చిన జన ప్రవాహాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల్లో వణుకు మొదలైందని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.

అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటమి కళ్ళ ముందు కనబడిందన్నారు. ప్రజలందరూ గులాబీ పార్టీవైపే ఉన్నారని, మరోసారి రుజువు అయిందన్నారు. మూడోసారి ప్రతిపక్షాలకు ఓటమి తప్పదని, ఎన్నిదొంగ హామీలు ఇచ్చినా పెద్దపల్లి ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని, నియోజకవర్గంలో గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో చేసి చూపామన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లను మసాజ్ సెంటర్లుగా మారుస్తున్న ఉపాధ్యాయులు

గుంటుపల్లి గుంటుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సరిగ్గా ఇదే జరిగింది. గుంటుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో డ్రిల్ టీచర్ బి నాగమణి విద్యార్థులచే మసాజ్ లు చేయించుకుంటూ తన స్థానంలో మగవారిని కాంపౌండ్ లోనికి రప్పించి వారిచే ఆటలాడిస్తుందని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో గుంటుపల్లి గ్రామ నికి చెందిన తులసి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై ఎంఈఓ సాయి అధికారులను విచారణ చేయవలసిందిగా అక్కడికక్కడే కలెక్టర్ ఆదేశించారు.

ఇబ్రహీంపట్నం ఎంఈఓ శ్యాంబాబు నందిగామ డివై ఈవో వెంకటప్పయ్యను విచారణ నిమిత్తం గుంటుపల్లి లోని జడ్పీ హైస్కూల్ కు పంపగా విచారణ అనంతరం ఇలాంటివి జరుగుతూనే ఉంటాయని పట్టించుకోకూడదని ఇంకెప్పుడు ఎలాంటివి జరగకుండా చూస్తామని హామీ ఇస్తూ మీ పిల్లలను రేపటినుండి స్కూలుకు పంపించాలని సూచించారు అదే సమయంలో ఇబ్రహీంపట్నం కు చెందిన రిపోర్టర్ కూడా మేడం గారు మీ పాపను పదవ తరగతి పాస్ చేయించి ఉద్యోగం కూడా ఇప్పిస్తారంట మీకు ఏమైనా డబ్బులు కావాలంటే అవి కూడా ఇస్తారంట అని ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారని పాప తల్లి వాపోయారు.

అవి అన్ని జరగడంతో న్యాయం జరగదని బుధవారం మరల విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో విచారణకు వస్తున్న అధికారులు ఉచిత సలహాలు ఇస్తున్నారు అంటూ తమ పాప అప్పటినుండి ఇంటి వద్దనే ఉంటుందంటూ ఇకనైనా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

వివిధ జిల్లాలలో పరిశ్రమలకు సీఎం జగన్ వర్చువల్ ప్రారంభోత్సవం

విజయవాడ బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో మొత్తం రూ. 2958.69 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏడు పరిశ్రమల యూనిట్లు, 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, 13 సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభోత్సవం, భూమి పూజ చేసారు.

నంద్యాల జిల్లాకు సంబంధించి నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో రూ.4.41 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిటుకు ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపన చేయడం జరిగింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో రూ.2,344 కోట్లతో ఏర్పాటు చేయనున్న వివిధ ఏడు పరిశ్రమల యూనిట్ల ద్వారా 4,350 మందికి, రూ.557కోట్లతో ఏర్పాటు చేయనున్న 6 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా 2,405 మందికి, రూ.57.69 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేయనున్న 13 సెకండరీ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా 260 మందికి ప్రత్యక్షంగా మరియు ఈ మొత్తం యూనిట్ల ద్వారా దాదాపు 30 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ తెలంగాణ అభివృద్ధికి దేశ ప్రధాని రాష్ట్రానికి వస్తే మొహం చాటేసిన కెసిఆర్ ఫామ్ హౌస్ కి పోయి దాక్కోవడం సిగ్గు చేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. దేశ ప్రధాని వర్చువల్ గా నిజామాబాద్ నుండి ప్రారంభిస్తే బి.అర్.ఎస్ నాయకులు సిద్దిపేటలో పార్టీ కార్యక్రమంలాగ మోడీ ఫోటో తో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని చింపి , మానిటర్ లో వస్తున్న నరేంద్ర మోడీ వర్చువల్ వీడియోను మంత్రి హరీష్ రావు మానిటర్ ను తన్ని అక్కడి నుండి తీసి వేయించడంపై బుధవారం వరంగల్ తూర్పు బిజెపి ఆధ్వర్యంలో హరీష్ రావు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ సాక్షాత్తు దేశ ప్రధాని ఫెక్సీనీ చింపుమన్న ఎంపి కొత్త ప్రభాకర్, మంత్రి హరీష్ రావులపై రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట సిపి తక్షణమే కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. సభ్య సమాజం సిగ్గు పడేలా మంత్రి హరీష్ రావు మంది మర్బలం తో అధికారులు నరేంద్ర మోడీ ఫోటోతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని చింపి , మానిటర్ లో వస్తున్న నరేంద్ర మోడీ వర్చువల్ వీడియోను తన్ని అక్కడి నుండి తీసి వేయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. హరీష్ రావు, కొత్తపెల్లి ప్రభాకర్ దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు బే శరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం అహంకారానికి తెలంగాణ సమాజం తప్పకుండా బుద్ధి చెబుతారని అన్నారు. కచ్చితంగా పార్టీ పరంగా ఈ సంఘటనను పార్ల మెంట్ దృష్టికి తీసుకెళ్లి , నరేంద్ర మోడీ దృష్టికి , పార్లమెంట్ ప్రి విలేజ్ కమిటీ దృష్టి కి తీసుకెళ్తామని రాజ్యాంగం పరమైన కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, ఏల్లబోయిన చంద్రమోహన్,ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వేంకటేష్, దళిత్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, పోలేపాక జనార్ధన్, భైరీ నాగరాజు, మైదం వీరాస్వామి, పెండ్యాల రమేష్, మైదం సుదర్శన్, భైరీ మురళీకృష్ణ డివిజన్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మానువాడలో బిఆర్ఎస్‌లో చేరిన గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు నాయకులు

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయిన్ పల్లి మండలం మానువాడ గ్రామంలో బీజేపీ కార్యకర్తలు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీ ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బీర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరుతున్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని, కేసీఆర్ ప్రభుత్వం గొప్పగా పాలిస్తున్నదన్నారు.పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ దార్శనిక పాలనతో ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.నేడు యావత్తు దేశం తెలంగాణ వైపు చూస్తున్నదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.సకలజనం మెచ్చిన నేత కేసీఆర్ అని, ఆయన పేరు వింటేనే కాంగ్రెస్, బీజేపీలకు వణుకు పుడుతుందన్నారు. ప్రజలంతా కేసీఆర్ వెన్నంటే ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి కేసీఆర్ చరిత్ర సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ కాకుండా ఏ పార్టీ వచ్చినా.. ఉచిత పథకాలకు ఉప్పు పాతర వేస్తారని, పేదల నోట్లో మట్టి కొడతారన్నారు. ఎనిమిదేండ్ల తర్వాత తెలంగాణ ద్రోహులు ఎంట్రీ ఇస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీలో బోయినిపల్లి బిజెపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జనగాం లక్ష్మణ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బండి అంజయ్య, ఎస్సీ సెల్ మండల ఉప అధ్యక్షుడు ఇళ్లందుల పర్శరం, మానువాడ బిజెపి గ్రామశాఖ అద్యక్షుడు ఎలగందుల వేణు, ఉప అద్యక్షుడు అవనగంటి ఉమేష్, శోషల్ మీడియా జంజిరాల రాజు, యూత్ అధ్యక్షుడు బందెల హరీష్, దొరగోల్ల భూమయ్య, బుర్ల దేవయ్య, ఎలగందుల ప్రశాంత్ తదితరులు 100 మంది తో కలిసి బిఅర్ఎస్ లో చేరారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఐరెడ్డి గీతా మల్ల రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు కొనుకటి లచ్చిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు కట్ట గోవర్ధన్ గౌడ్, ఉప సర్పంచ్ మోతే ఎల్లారెడ్డి, తల్లపెల్లి రాజేశం, కర్నె నరేష్, వెంకటి, శ్రీకాంత్, కనుకయ్య, సాయి, ప్రేమ్ చంద్, అజయ్, వేణు, రాజు, మధు, శ్రీనివాస్, అరుణ్, కొమురయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

14 మంది దొంగలు అరెస్టు

విశాఖపట్నం విశాఖ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో నమోదైన 14 దొంగతనాల కేసుల్లో 14 మందిని అరెస్టు చేసి, వారి నుంచి పెద్దమొత్తంలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ క్రైమ్ నాగన్న వెల్లడించారు. ఎయిర్పోర్టు స్టేషన్ పరిధిలోని విమాన్నగర్కు చెందిన సంధ్యారాణి తన ఇంట్లో జరిగిన చోరీపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.ఈ క్రమంలో హేమలత పై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు ఆమెను విచారించారు.దీంతో పోలీసులు దర్యాప్తులో చంద్రకళ వద్ద ఉన్న 33.87 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని హేమలత, చంద్రకళను అరెస్టు చేశారు.మరో వ్యక్తి తరుణ్ లోవకుమార్ పరారీలో ఉన్నాడు.మరో కేసులో వెంకటరమణ అనే వ్యక్తి నుండి 16 తులాల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

భవిష్యత్తులో కేటీఆర్ సీఎం అవుతారు

మిర్యాలగూడ మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. మంగళవారం నాడు నిజామాబాద్ సభలో ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగం ప్రధానమంత్రి స్థాయిని దిగజార్చే విధంగా ఉందని అయన అన్నారు. ప్రధానమంత్రి హోదాలో ఉండి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఆయన కుటుంబ సభ్యులపైన అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వని ప్రధానమంత్రికి తెలంగాణ గడ్డపై మాట్లాడే అర్హత లేదు. విభజన హామీలను తుంగలో తొక్కిన ఘనుడు మోదీ గారు. పార్లమెంట్ లోపల ,పార్లమెంట్ బయట తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేస్తూ పలుమార్లు ప్రధాన మంత్రి ప్రసంగించారు. వెంటిలేటర్ పైన ఉన్న బీజేపీ పార్టీని కాపాడుకోవడానికి ప్రధానమంత్రి మోదీ కేసీఆర్ పై ఆయన కుటుంబ సభ్యులపైన ఆరోపణలు చేశారు. అవినీతిపరులు నా పక్కన కూర్చోవడానికి బయపడుతారు అని ప్రధాన మంత్రి మోదీ అనడం హాస్యాస్పదంగా ఉంది. ఈడి ,సీబీఐ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని బిజెపి పార్టీలో ఎందుకు చేర్చుకొంటున్నారు. కేటీఆర్ ని ముఖ్యమంత్రి చేయాలి అంటే మోడీ ఆశీర్వదం అవసరం లేదు. కేటీఆర్ ఉన్నతమైన చదువు చదివిన గొప్ప విజన్ ఉన్న నాయకుడు, ప్రజల్లో గొప్ప అభిమానాన్ని సాధించుకున్న నాయకుడు. కేటీఆర్ భవిష్యత్ లో తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారు. అందులో ఎవరికి సందేహం లేదు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి చేయాలి అనుకుంటే అప్పుడు కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. వారసత్వ రాజకీయాలకు అంకురార్పణ చేసిందే బిజెపి పార్టీ. ఆ పార్టీ నేతలు కుటుంబ పాలనపై మాట్లాడటం చాలా బాధాకరం. అవినీతి చేస్తే ఎందుకు మాపై విచారణలు చేయలేదు. కేవలం రాజకీయ లబ్ధికోసం తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదు. ప్రధానమంత్రి మోదీ ఒక నియంతలా ఆలోచిస్తున్నారు. కక్ష్యపురితంగా ప్రధాన మంత్రి వ్యవహరించడం కరెక్ట్ కాదు. కేసీఆర్ పై మాట్లాడే అర్హత ప్రధానమంత్రి మోదికి అస్సలు లేదు. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కెసిఆర్ . ప్రధానమంత్రి మోది చేసిన వ్యాఖ్యాలను ను ఖండిస్తున్నాం అని గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకం ప్రారంభం

నిర్మల్ : రెండు దశాబ్దాల నిర్మల్‌వాసుల కల సాకారమైంది. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ -27 (శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకం)ను స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ఎత్తిపోతల పథకానికి స్విచ్ ఆన్ చేసి కాలువలకు నీటిని విడుదల చేసి రైతులకు అంకితం ఇచ్చారు.శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి ఎత్తిపోతల పథకాన్ని రూ.714 కోట్లతో నిర్మించారు. ఈ పథకం ద్వారా నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి), కుంటాల, సారంగాపూర్, నిర్మల్, లక్ష్మణచాంద, మామడ, సోన్ మండలాల్లోని 99 గ్రామాల పరిధిలో గల చెరువులు, కుంటలకు నీరందించే అవకాశం కలిగింది. 20 ఏండ్లుగా ఒకే పంటకు పరిమితమైన భూముల్లో ఇక మూడు పంటలు రానుండగా, అన్నదాతల సంతోషానికి అవధుల్లేకుండా పోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మల్ నియోజకవర్గ రైతులకు సాగు నీరందేలా చేసిన సీఎం కేసీఆర్‌కు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రాజెక్టు స్వరూపం ప్యాకేజీ 27 పనులను మూడు యూనిట్లుగా విభజించి పనులను పూర్తి చేశారు. మొదటి యూనిట్ కింద 32 వేల ఆయకట్టును నిర్ధేశించారు. ఇందులో భాగంగా దిలావర్‌పూర్ గ్రామ శివారులో సిస్టర్న్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీని ద్వారా లెఫ్ట్ మెయిన్ కెనాల్, రైట్ మెయిన్ కెనాల్‌లోకి సాగు నీటిని ఎత్తి పోయనున్నారు. యూనిట్-1 కింద ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో గుండంపెల్లి వద్ద ఇప్పటికే పంప్‌హౌస్ నిర్మాణం పూర్తయింది. ఇక్కడ 6.70 కిలోమీటర్ల పొడువుతో అప్రోచ్ చానల్‌ను నిర్మించారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ పొడువు 29.50 కిలో మీటర్లు కాగా, ఈ కాలువ ద్వారా నీటి సరఫరా సామర్థ్యం 140 క్యూసెక్కులు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే రైట్ మెయిన్ కెనాల్ పొడువు 13.50 కిలోమీటర్లు కాగా, నీటి సరఫరా సామర్థ్యం 100 క్యూసెక్కులుగా ఉంది.ఇదిలా ఉంటే రెండో యూనిట్ కింద 5 వేల ఎకరాల ఆయకట్టును నిర్ధేశించారు. దీనికోసం దిలావర్‌పూర్ గ్రామ శివారులో మొదటి పంప్‌హౌస్ డెలివరీ సిస్టర్న్ వద్ద రెండో పంప్‌హౌస్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచి పంపింగ్ ద్వారా నీటిని ఎత్తి పోయనున్నారు. దీని పరిధిలో లెఫ్ట్ కెనాల్ పొడువు 7.50 కిలోమీటర్లు కాగా, రైట్ కెనాల్ పొడువు 3.75కిలోమీటర్లుగా ఉంది. ఆయా కెనాల్స్ నీటి సరఫరా సామర్థ్యం 20 క్యూసెక్కులుగా ఉంది. అలాగే.. 3వ యూనిట్ కింద 13 వేల ఆయకట్టును నిర్ధేశించారు. సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామం వద్ద మూడో పంప్‌హౌస్ నిర్మాణంలో ఉంది. ఈ పంప్‌హౌజ్‌లోని రెండు పం పుల ద్వారా సరస్వతీ కెనాల్‌లో నుంచి నీటిని ఎత్తి పోయాలని ప్రతిపాదించారు. దీనికింద 17.50 కిలోమీటర్ల మేర లెఫ్ట్ కెనాల్, 1.90 కిలోమీటర్ల మేర రైట్ కెనాల్‌ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి

విద్య ఉపాధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి

- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..

బద్వేలు విద్య ఉపాధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి వీడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బద్వేలు సుందరయ్య కాలనీలో నిరుద్యోగ యువకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ గంగనపల్లి నాగార్జున ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని హాజరై మాట్లాడుతూ...... ప్రపంచంలోనే అత్యధికంగా యువకులు ఉన్న దేశంగా భారతదేశం ఉంది. కానీ నేటి యువతరానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకు తగ్గ ఉద్యోగాలు ఇవ్వలేక పరిశ్రమలైన ఏర్పాటు చేయలేక యువత నిరుద్యోగులుగానే ఉండిపోతున్నారు. నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం ఇటు రాష్ట్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి. ఏటా రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్నా మోడీ ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు అన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ గద్దలు అయినా ఆదాన్ని అంబానీ లకు దోచిపెడుతున్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టారు విభజన హామీలలో ప్రధానం కడప ఉక్కు పరిశ్రమను ఇస్తామన్నారు. అది అతి లేదు గతి లేదు చావు కబురు చల్లగా చెప్పినట్టు పార్లమెంట్లో సాధ్యం కాదన్నారు. మన రాష్ట్రంలో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఊరూరా తిరుగుతూ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామన్నా. డు కానీ ఇంతవరకు ఏ ఒక్క పోస్టు పట్టి చేయలేదు కేవలం వాలంటీర్ల పోస్టులతో సరిపెట్టి ఇవే ఉద్యోగాలని యువతను మభ్యపెడుతున్నాడు. ఇంతవరకు ఒక డీఎస్సీ కూడా లేదు. గ్రూప్స్ నోటిఫికేషన్ లేదు. కొత్త జాబ్ క్యాలెండర్ లేదు. రాష్ట్రంలోని యువత నిరుస్తాహంతో ఉద్యోగాలు రావు అన్న బ్రహ్మలోకి వచ్చేసారు. నిరుద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వైఖరితో సాగుతున్నారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అర్థమయ్యేలా భవిష్యత్తులో మన ఉద్యమ పోరాటాలు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎన్ రవి,కిరణ్,నాగరాజు, వెంకటేష్, చాంద్ బాషా, సుబ్బయ్య ,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డెయిరీ ప్రాజెక్టు ప్రారంభం

హైదరాబాద్ : రాష్ట్రంలో పాడిరంగంలో భారీ ప్రాజెక్టు సిద్ధమైంది. మెగా డెయిరీని సిద్ధం చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈ మెగా డెయిరీలో రోజుకు 8 లక్షల లీటర్ల పాలను శుద్ధి చేయడంతో పాటు 10 టన్నుల నెయ్యి, 10 వేల లీటర్ల ఐస్‌క్రీం తయారీ సామర్థ్యంతో దీనిని నిర్మించారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో నిర్మించిన ఈ భారీ ప్లాంటును ఈ నెల 5వ తేదీన రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. దేశంలోనే ప్రభుత్వరంగంలో అతి పెద్ద డెయిరీ ప్లాంటు అయిన ఇది రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధి, రైతులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, భారీ ఎగుమతులు వంటి బృహత్తర లక్ష్యాలతో దీనిని నిర్మించారు.తెలంగాణ రాష్ట్రంలో రోజూ ప్రభుత్వ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య (విజయ డెయిరీ) ద్వారా 1.30 లక్షల మంది రైతుల నుంచి 4 లక్షల లీటర్ల పాల సేకరణ జరుగుతోంది. మరింత ఎక్కువ పరిమాణంలో పాలను విక్రయించేందుకు రైతులు ముందుకు వచ్చేలా శుద్ధి సామర్థ్యం లేకపోవడంతో ఎక్కువ మొత్తంలో పాలను సేకరించడం లేదు. ఈ క్రమంలోనే నాలుగు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో పాల సేకరణ, ఉత్పత్తులను భారీగా పెంచేందుకు మెగా డెయిరీ ప్రతిపాదన వచ్చింది. ఈ మేరకు దేశంలోని వివిధ డెయిరీలను అధ్యయనం చేసిన తర్వాత ఈ భారీ ప్రాజెక్టును నిర్మించాలని నిర్ణయించారు. ఈ మెగా ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 240 కోట్ల విలువైన 40 ఎకరాల భూమిని కేటాయించింది. ప్రాజెక్టు వ్యయానికి సంబంధించి రాష్ట్ర సర్కారు రూ.75 కోట్లు గ్రాంటుగా ఇచ్చింది. అలాగే ప్రభుత్వ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య రూ. 26 కోట్లు సమకూర్చింది. మరో రూ.146 కోట్లను జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య నుంచి రుణంగా తీసుకున్నారు. రెండు సంవత్సరాల కాలంలో ఈ భారీ డెయిరీ నిర్మాణం పూర్తయింది. ఇందులో 300 మంది సిబ్బంది నిత్యం విధులు నిర్వర్తిస్తారు. అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 5 వేల మందికి ఉపాధి లభిస్తుంది. దేశంలోనే అత్యాధునిక, పూర్తి స్థాయి ఆటోమేషన్ ప్రాసెసింగ్ యంత్రాలను ఈ మెగా డెయిరీలో అమర్చారు. యంత్రాల ద్వారా శుద్ధితో అత్యంత నాణ్యమైన పాలు తయారు అవుతాయి. అలాగే పోషక విలువలు యథాతథంగా ఉంటాయి. డెయిరీని సౌర విద్యుత్ తో అనుసంధానం చేశారు. డెయిరీ నుంచి వచ్చే వ్యర్థాల ద్వారా ఇంధనాన్ని తయారు చేసే ఏర్పాట్లు కూడా చేశారు. ఈ మెగా డెయిరీ ద్వారా దాదాపు 5 లక్షల మంది పాడి రైతుల నుంచి పాలను సేకరించనున్నారు. దీంతో పాటు.. విజయ డెయిరీ, దాని అనుబంధ జోనల్ కార్యాలయాల్లో రోజుకు మొత్తం 12 లక్షల లీటర్ల పాలను సేకరిస్తారు. పాల సేకరణ పెంపుదల కోసం ప్రభుత్వం సబ్సిడీపై గేదెలు, ఆవులను సరఫరా చేయనుంది. మెగా డెయిరీ ప్రారంభం దృష్ట్యా ప్రభుత్వ రంగంలో పాడి ఉత్పత్తులను విజయ డెయిరీ ద్వారా విక్రయించేందుకు వీలుగా కొత్త దుకాణాలను ప్రారంభిస్తారు. అంగన్ వాడీ కేంద్రాలతో పాటు ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు పాల సరఫరా ప్రాజెక్టులను సైతం విజయ డెయిరీ చేపట్టనుంది.

బతుకమ్మ కోసం 85 లక్షల చీరలు

హైదరాబాద్ : బతుకమ్మ పండగను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటికే 85 లక్షల చీరలను వివిధ జిల్లాలకు సరఫరా చేసినట్లు సీఎస్ వెల్లడించారు. ఈ నెల 14వ తేదీకి బతుకమ్మ చీరల పంపిణీ పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. బతుకమ్మ చీరలను అర్హులైన ప్రతి మహిళకు అందేటట్లు చూడాలని సూచించారు.ఇప్పటికే 80 శాతం చీరలు పంపిణీ కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ ఏడాది చేనేత సంఘాల ఆధ్వర్యంలో రూ.354 కోట్లతో 1.02 కోట్ల చీరలను సిద్ధం చేశారు. జరీ వివిధ కలర్ కాంబినేషన్ తో 250 డిజైన్లతో ఆకర్షణీయమైన చీరలు తయారు చేశారు.

2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండగ నిలిచింది. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండగకు బాలబాలికలు అందరూ కొత్త చీరలు కట్టుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల నేత కార్మికులు ఈ బతుకమ్మ చీరలను తయారు చేస్తున్నారు. బతుకమ్మ పండగ సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు ఈ నెల 4వ తేదీ నుంచి చీరలను పంపిణీ చేసేందుకు టెస్కో, తెలంగాణ చేనేత జౌళి శాఖ సన్నాహాలు చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తుండగా.. ఈ సారి 1.02 కోట్ల చీరలను సిద్ధం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 10 రంగులు, 25 డిజైన్లు, 240 వెరైటీలతో బతుకమ్మ చీరలు సిద్ధమయ్యాయి. టెక్స్‌టైల్ శాఖ గతంలో కంటే ఎక్కువ డిజైన్లు, రంగులు, వెరైటీల్లో చీరలను తయారు చేసింది. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్ లో ఈ చీరలు ఉంటాయి. టెక్స్‌టైల్ శాఖ 100 శాతం పాలిస్టర్ ఫిలమెంట్ నూలు చీరలను వివిధ ఆకర్షణీయమైన రంగులు, థ్రె?డ్ బార్డర్ తతో తయారు చేసిందని అధికారులు పేర్కొన్నారు. ఈ బతుకమ్మ చీరలు 6 మీటర్లు, 9 మీటర్లలో ఉంటాయి.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించాలని కూడా సీఎస్ ఆదేశించారు.

ఈ పథకాన్ని సీఎం కేసీఆర్ రంగారెడ్డి జిల్లాలో ప్రారంభిస్తారని తెలిపారు. ఆ రోజు ప్రతి నియోజకవర్గం నుంచి ఒక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారుల సహకారంతో ఎంపిక చేసి మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రారంభించాలని చెప్పారు. నగర ప్రాంతాల్లో అక్షయ పాత్ర ఫౌండేషన్, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేయాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గ్రామీణ క్రీడా కేంద్రాల అభివృద్ధిలో భాగంగా 18 వేల క్రీడా పరికరాల కిట్లను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

వేగంగా ఎన్నికల అడుగులు

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది.తెలంగాణ ఎన్నికలపై ఫోకస్ పెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం.. మూడు రోజుల పాటు రాష్ట్రంలోనే ఉండి కీలక సమీక్షలు నిర్వహిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఈ బృందం ఇప్పటికే.. రాజకీయ పార్టీలతో భేటీ అయింది. పది గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి ముగ్గురు ప్రతినిధుల చొప్పున ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఒక్కో పార్టీతో విడివిడిగానూ చర్చించారు ఈసీ ప్రతినిధులు. ఈ సమావేశంలో ఆయా పార్టీలు తమ అభ్యంతారాలను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాయి.ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా నిన్న తొలిరోజు పార్టీల ప్రతినిధులతో భేటీ అయిన కేంద్ర ఎన్నికల సంఘం.. పలు అంశాలపై మాట్లాడింది. ఇవాళ 33 జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సీపీలతో సమావేశమయింది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల ప్రణాళికలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని, అలాగే రాజకీయ పార్టీల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని.. నోటిఫికేషన్ ఉంటుందని ఈసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ప్రజల్లో ఎన్నికలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను కూడా చేపట్టింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని కేబుల్ బ్రిడ్జ్‌పై ప్రత్యేక వాకథాన్, సైక్లింగ్ కార్యక్రమాలను సీఈసీ ప్రారంభించారు.ది. అయితే, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిష్కరించిన తర్వాతే తుది ఓటర్ల జాబితా విడుదల చేయాలంటూ రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. ఈ నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా ప్రకటన చేస్తారా లేదా..అనే సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో సెప్టెంబర్ 18 వరకు కొత్త ఓటర్ల నమోదుకు 13.06 లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేర్ల తొలగింపునకు 6.26 లక్షల దరఖాస్తులు, వివరాల సవరణ కోసం 7.77 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిది

నందికొట్కూర్ రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా మార్చాలని లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ 7 కీలక వైద్య పరీక్షలు చేసి అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సహాయానికి సూచనలు ఇస్తున్నారు. సెప్టెంబర్ 30 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాల వారీగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' శిబిరాలు నిర్వహించి చికిత్స అందిస్తున్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిబ్బంది న్యూట్రీషియన్ స్టాల్ ను ఏర్పాటు చేయడమైనది స్టాల్లో గర్భవతులు, బాలింతలు, మరియు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు రక్తహీనత మరియు లోపు పోషణ నివారణ మరియు పోషణ నివారణ కు పోషకాహార ప్రదర్శన నిర్వహించడం జరిగిది గర్భవతిలూ బాలింతల లో రక్తహీనత తగ్గించుటకు చిరు దాన్యాలు. తృణ దాన్యాలు. వివిధరకాల పప్పులతో వంటకాలు చేసి వాటి యొక్కపోషక విలువలను వివరించడం జరిగినది.గుర్భవతులకు బాలింతలకు లోపపోషణ ఉన్న పిల్లలను డాక్టర్ తో హెల్త్ చెకప్ చేయించడం జరిగినది. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో వివరించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఐ.సీ. డీ.స్ సూపర్ వైజర్ పావని అంగన్వాడీ టీచర్స్ శ్రీదేవి, రామ తులసి, లక్ష్మి ప్రసన్న, లలిత,ప్రమీలమ్మ, ఎంపీపీ, సువర్ణమ్మ, ఎంపీటీసీ, సుజాత,పాల్గొన్నారు.

రైతులకు రాయితీ శనగ విత్తనాలను పంపిణీ చేసినఎమ్మెల్యే శ్రీదేవి

పత్తికొండ మండలంలోని నలకదొడ్డి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రభుత్వ రాయితీ శనగ విత్తనాలను నలక దొడ్డి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు పంపిణీ చేసారు. వివిధ గ్రామాలలో ఉన్న నల్లరేగడి పొలాలు ఉన్న రైతులు ప్రభుత్వం అందించే శనగ విత్తనాలను వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మరియు రైతు భరోసా సిబ్బంది సూర్యప్రకాశ్ రెడ్డి ములోని రైతులు బాబు రెడ్డి ఎంపీడీవో కవిత మేడం మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలే అధికారులకు

కాసుల పంట

- సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి రాజ్యం
- ఫిర్యాదులు వచ్చిన పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- అధికారులకు కాసుల కనిపిస్తే చాలు అక్రమ నిర్మాణాలు కనపడవా.?

సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) కొంతమంది అవినీతి అధికారులకుకాసుల కనపడితే చాలు నియమా నిబంధనలు గాలికి వదిలేసి వాళ్ల ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. కాసులు కనబడితే చాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు కనపడవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేసిన దినపత్రికల్లో అక్రమ నిర్మాణాలపై కథనాలు ప్రచురించిన అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే ఉన్నతాధికారులకు సైతం ఈ అక్రమ నిర్మాణాల్లో భాగస్వామ్యం ఉందా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకోమని అధికారులకు తెలియజేసిన మంత్రి మాటలు కూడా లెక్కచేయకుండా సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో మున్సిపల్ అధికారులకు కాసులు కురుస్తున్నాయని కాసులు కనబడితే మంత్రి, ఉన్నతాధికారుల మాటలు కూడా చెవిన పట్టవని అక్రమ నిర్మాణాలపై ట్విట్టర్లో ఆన్లైన్లో ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం ఆ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు మెసేజ్ లు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం వారికి నచ్చిన విధంగా అక్రమ నిర్మాణాలు చేసే విధంగా అనుమతులు లేకుండా వారి కనుసైగల్లో నిర్మాణాలు చేపడుతున్న ఫిర్యాదులు చేసిన అటువైపు కూడా చూడాలని కాసులకు కక్కుర్తి పడే మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ఉన్నతాధికారులు మంత్రులు వీరిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని ఎదురింటి నెంబర్ 11-1-1586 పది అడుగుల వీధిలో ఐదు అంతస్తులు ఎలా నిర్మిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సీతాఫలమండి వారాసిగూడ మెయిన్ రోడ్ విస్తరణ ఉండగా పక్కింటి నెంబర్ 12-10-590/122/ఎ సెల్లార్ తో 6 అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు లంచాలు తీసుకొని 2 నోటీసులు ఇచ్చి పండగలకు పబ్బాలకు మామూళ్లు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారా అందుకు నిదర్శనం ఈ రహదారిపై నిర్మాణం కాదా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఇప్పటివరకు నిర్మాణ పనులను ఆపకుండా లంచలే పరమావధిగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండతోఇస్టారాజ్యంగా నిర్మిస్తున్న అధికారులకు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసిన నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అక్రమ నిర్మాణదారులకే అధికారులు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన నార్త్ జోన్ సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా ఉండడం చూస్తుంటే కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని మంత్రి కేటీఆర్ మాటలకు గాని మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ

మాటలకు గాని అధికారుల మాటలకు విలువ ఇవ్వడం లేదంటే డబ్బు ఎంతటి వారినైనా లొంగదీసుకుంటుంది అంటే ఇదేనేమో.? సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన అధికారులు స్పందించడం లేదంటే లంచాలకు మరిగి ఫిర్యాదులను పక్కన పెడుతున్నారని ఉన్నత అధికారుల అండదండలు ఉంటే అక్రమ నిర్మాణదారులకు పండగే అన్నమాట. నార్త్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్ రవి కిరణ్ అసలు స్పందించకపోవడం విడ్డూరంగా మారింది.

పెండింగ్ కేసులపై కొత్త

న్యాయమూర్తులు దృష్టి

- రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా ఏపూరి బింధు ప్రియ బాధ్యతలు
- నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా రజని బెక్కం బాధ్యతలు

అదనపు జూనియర్ సివిల్ జ
రజని బెక్కం

రెండవ అదనపు జూనియర్
ఏపూరి బింధు ప్రియ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)సీనియర్ న్యాయమూర్తుల బాటలోనే తాము కూడా పెండింగ్ కేసులపై దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ఏపూరి బింధు ప్రియ, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా రజని బెక్కం పేర్కొన్నారు. ఈ ఇరువురు బుధవారం తమ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తమను కలసిన పాత్రికేయులతో కాసేపు మాట్లాడారు. అనంతరం పెండింగ్ కేసులపై దృష్టి పెట్టారు. పలువురు సీనియర్ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోర్టు సిబ్బంది జడ్జీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులను కలిసిన లీగల్ కంట్రిబ్యూటర్లతో వారి నేపధ్యాన్ని పంచుకున్నారు.రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏపూరి బింధు ప్రియ మాట్లాడుతూ తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని తన తండ్రి ఏపూరి రవీంధ్ర, తల్లి వెంకట లక్ష్మి తమను కష్టపడి చదివించారని, క్రమశిక్షణ అలవరిచారన్నారు.తన తమ్ముడు ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం చేస్తున్నారన్నారు. తాను రైతు బిడ్డని అని చెప్పుకోవడానికి గర్వంగా ఉంటుందన్నారు. సిద్దార్ధ లా కళాశాలలో న్యాయవిద్యను పూర్తి చేసి, జస్టిస్ శ్రీనివాస రెడ్డి వద్ద లీగల్ క్లర్క్ కం రీసర్చ్ అసోసియేట్‌గా పని చేశానని, ఆ అనుభవం తనకు మరింత నేర్చుకోవడానికి ఉపయోగపడిరదని తెలిపారు. ఈ రంగంలోకి రావాలనుకున్న వారు విశేషంగా కృషి చేయాలని సూచించారు. కష్ట పడితే సాధించలేనిది లేదని తెలిపారు. తాను ఎంచుకున్న ఈ రంగంలో శక్తి వంచన లేకుండా సేవ చేయడంలో రాజీ పడేదే లేదని ముగించారు.నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా రజని బెక్కం మాట్లాడుతూ తాను సిద్దార్ధ లా కళాశాలలో న్యాయవిద్యను పూర్తి చేశానని తెలిపారు. తన భర్త కే. రాజేశ్ బెజవాడ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నారన్నారు. వారి ప్రోత్సాహం నాకు ఉందన్నారు. కేసులు పరిష్కరించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.యాదృచ్ఛికంగా ఇరువురు జడ్జిలు ఒకే ప్రాంతం నుంచి రావడం ఒకే కళాశాలలో విద్యనభ్యసించి ఒకే జిల్లాకు రావడం యాదృచ్ఛికమే.

అధికారుల అండతో

భారీ షెడ్ నిర్మాణం

- సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా భారీ షెడ్లు - ముడుపులు తీసుకొని షెడ్లకు సై అంటున్న అధికారులు
- 2 నోటీసులు జారీ చేసి కూల్చకుండా అంతా సైలెంట్ - కాప్రా సర్కిల్ అధికారులకు అవినీతి అక్రమాలే డ్యూటీ నా.?
- జిహెచ్ఎంసి కమిషనర్ అక్రమాలపై చర్యలు తీసుకోరా.?

METTLE FITNESS STUDIO
USHODAYA

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా యదేచ్చగా అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు.

కాప్రా నుండి సాకేటి వెళ్లే రహదారిలో ఉషోదయ సూపర్ మార్కెట్ పైన అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుంటే రెండు నోటీసులు ఇచ్చి ఇప్పటివరకు కూల్చి వేయకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కానీ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారు. చిన్నపాటి రేకుల నిర్మాణం ఇల్లు నిర్మిస్తే అలా వాలిపోయే మున్సిపల్ అధికారులు, సిబ్బంది. భారీ షెడ్ నిర్మాణం చేపడితే కనీసం దాని వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో పేదా వాళ్ళకు ఒక న్యాయం, పెద్దవాళ్ళకు ఒక అన్యాయమా.? అని ప్రజలు గుసగుస లాడుతున్నారు. సదరు షెడ్ యజమాని మున్సిపల్ సిబ్బందిని కలిసి అమ్యామ్యాలు అప్ప జెప్పడంతో అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎపుడు అవినీతేనా..

భారీగా లంచాలు తీసుకుని అక్రమ నిర్మాణాల మీద కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం మానివేశారని ముందుగానే నిర్మాణదారులు అధికారులతో న్యాక్ ఇంజనీర్లతో ఆర్థిక ఒప్పందాలు చేసుకుంటున్నారని ఎంతమంది ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన చైన్ మెన్ నుండి జోనల్ కమిషనర్ వరకు స్పందించే పరిస్థితి లేదని స్థానికులు ఆగవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై సాక్షాత్ జోనల్ కమిషనర్ పంకజ కు ఫిర్యాదు చేసిన స్పందన లేదు అంటే ఇక ఉన్నత అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జోనల్ కమిషనర్ పంకజ కూడా స్పందించకుంటే అక్రమాలపై స్పందించేది ఎవరని ఇలా ఉన్నత అధికారులు మౌనం వల్ల కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి బాగా పెరిగిపోయిందని ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

బోడుప్పల్‌లో

అక్రమ నిర్మాణాలు ఆగవా.?

- అధికారులు మారిన ఆగని అక్రమ నిర్మాణాలు - మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి
- లంచాలతో మౌనంగా టౌన్ ప్లానింగ్ అధికారులు - ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్, అవినీతి మత్తులో అధికారులు

బోడుప్పల్ నగరపాలక సంస్థ
మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా
BODUPPAL MUNICIPAL CORPORATION
MEDCHAL - MALKAJGIRI DIST.

బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1 వ డివిజన్ బంగారు మైసమ్మ గుడి నుండి చెంగిచెర్ల వెళ్లే ప్రధాన రహదారిలో దత్తాత్రేయ నగర్ కమాన్ పక్కన అక్రమ షెడ్ నిర్మాణాలు యథేచ్ఛగా జోరుగా సాగుతున్నాయి కట్టడాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారీ అక్రమ షెడ్ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడంటం లేదు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించినా అధికారులు మాత్రం నిద్రమత్తు వదలడం లేదు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ కట్టడాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి. కార్యాలయాల కుర్చీలకే పరిమితం అవుతున్నారు. కాలనీ వాసులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఫిర్యాదు చేసినా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. పదుల సంఖ్యలో అక్రమ కట్టడాలు అధికారుల దృష్టికి వెళ్లిన కూడా ఆ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నూతనంగా వచ్చిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటారో లేదా అందరి అధికారుల లాగా చర్యలు తీసుకోకుండా గాలికి వదిలేస్తారో వేచి చూడాలి. కాసులకు కక్కుర్తి పడి అధికారులు అక్రమ నిర్మాణాలను చూసీ చూడనట్లు వ్యవహరి స్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు కార్యాలయాల నుంచి బయటకు వచ్చి అక్రమ నిర్మణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించవలసిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588